జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | శుక్రవారం 24 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 292 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## మాకే అధికారం ఉంటే సస్పెండ్ చేసేవాళ్లం

- ఐఏఎస్ అహ్మద్‌బాబుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- ఐఏఎస్ అధికారి అహ్మద్‌బాబుపై ఏపీ హైకోర్టు సీరియస్
- ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వకపోవడంపై ఆగ్రహం
- ఉద్యోగుల జీవితాలతో ఎలా ఆడుకుంటారని వ్యాఖ్య
- ప్రభుత్వం, సీఎస్ ఏం చేస్తున్నారని ప్రశ్నించిన న్యాయస్థానం


అమరావతి

ఐఏఎస్ అధికారి, రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ అహ్మద్ బాబుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాగద్వేషాలు ఉన్న వ్యక్తి ఐఏఎస్ అధికారిగా కొనసాగడానికి వీల్లేదని ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర పన్నుల విభాగం ప్రధాన కమిషనర్‌గా ఉన్న ఆయనపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపిన ధర్మాసనం పరిపాలనలో ఆయన అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా తప్పుబట్టింది. - మిగతా3లో

### ఉత్తరాంధ్రలో ప్రతిరోజూ పెట్టుబడుల

# పండుగే

- నాడు కూల్చివేతలు.. నేడు అభివృద్ధి పరుగులు
- రూ.5,400 కోట్లతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ పెట్టుబడులు
- అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా మారుస్తాం
- విద్యుత్ భారాన్ని భరిస్తున్నాం... విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తున్నాం
- రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌కు చెందిన రెండు ప్లాంట్లకు సీఎం చంద్రబాబు భూమిపూజ



అనకాపల్లి

వైసీపీ హయాంలో కూల్చివేతలు ఉంటే కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జెడ్ చింతువలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థకు చెందిన రెండు ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు గరువారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజలపై విద్యుత్ భారాన్ని వేయకుండా... ఆ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందని... అలాగే విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు కషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జాతి నిర్మాణంలో భాగంగా రెన్యూవబుల్ - మిగతా3లో



## ట్రంప్ రీపోస్ట్‌ను చూశాం దాన్ని అక్కడే వదిలేస్తున్నాం

- భారత్‌ను కించపరిచే వీడియో రీపోస్ట్‌పై కేంద్రం రియాక్షన్
- అమెరికాతో సమతూకమైన, ఉమ్మడి ప్రయోజనకర ట్రేడ్ డీల్
- ఇరుదేశాల ఆందోళనలు, ప్రాధాన్యాలపై చర్చ
- విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్



## భారతీయులకు బిగ్ రిలీఫ్ ఇచ్చిన ఫ్రాన్స్

- ఇండియన్స్‌కు ట్రాన్సిట్ వీసా ఎత్తివేత
- ఇండియన్స్‌కు గుడ్ న్యూస్ చెప్పిన ఫ్రాన్స్
- ఇక నుంచి ఫ్రాన్స్ ప్రధాన భూభాగం గుండా ప్రయాణించే భారత పౌరులకు ఎయిర్‌పోర్ట్ ట్రాన్సిట్ వీసా అవసరం లేదు
- ఇండియాలోని ఫ్రాన్స్ రాయబార కార్యాలయం వెల్లడి


### ఝూల్ మురీ ఘాటు

# టీఎంసీకి తగిలింది



- మే 4న స్వీట్లు పంచుతాం: మోదీ
- బంగాల్‌లో బీజేపీ విజయం సాధిస్తుందని ప్రధాని మోదీ ధీమా
- టీఎంసీ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, మహా జంగిల్ రాజ్‌ను ప్రోత్సహిస్తోందని ఆరోపణలు
- ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవదు: మోదీ జోస్యం

## మేధావుల అభిప్రాయాలను గౌరవిస్తాం



- వాట్సప్ యూనివర్సిటీ సమాచారం తీసుకోం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు
- మహిళలకు ఆలయ ప్రవేశం కల్పిస్తూ సుప్రీం కోర్టు తీర్పు

## హోర్ముజ్‌లో మందుపాతరలు అమర్చే నౌకల్ని పేల్చేయండి

- సిబ్బందిని చంపండి.. ట్రంప్ ఆదేశం
- మా మైన్ స్వీపర్స్ హోర్ముజ్‌లోని మైన్స్ తొలగిస్తున్నారు
- ఈ పని మూడురెట్లు వేగంతో కొనసాగుతుంది'
- హోర్ముజ్ వద్ద అమర్చిన మైన్స్‌ను తొలగించే ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోందని స్పష్టం



## ఏపీలో 'ర్యాంప్' అమలు శెభాష్



- హర్షం వ్యక్తం చేసిన ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల బృందం
- ప్రపంచ బ్యాంక్ బందం రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ఫలితాల ఆధారిత విధానాన్ని మెచ్చుకుంది
- ర్యాంప్ కింద సాధించిన పురోగతిపై వారు సంతప్తి వ్యక్తం చేయడంతో పాటు ఈ కార్యక్రమాల అమలులో ఏపీ అగ్రగామిగా ఉంది
- ఏపీ ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సంబంధాల, సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో ర్యాంప్ (రైసింగ్ అండ్ అసెలెరేటింగ్ ఎంఎస్ఎంఈ ఫెర్‌ఫార్మెన్స్) కార్యక్రమం అమలు తీరును సమీక్షించేందుకు ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల బృందం, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తోంది. ఈ నేపథ్యంలోనే వీరు గురువారం మంగళగిరిలోని ఏపీ ఎంస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏపీ ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సంబంధాల, సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈఓ మిస్టర్ విశ్వ మనోహరన్‌తో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో మంత్రి - మిగతా3లో



## ఉత్తరాఖండ్‌లోని ఘోర ప్రమాదం

- 300మీటర్ల లోతైన లోయలో పడిన వాహనం
- 8 మంది మృతి
- వాహనంలో 10 మంది ఉన్నట్లు సమాచారం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం పుష్కర్ సింగ్ ధామీ

### ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ నియంత్రణకు

# కఠిన చర్యలు

- నార్కోటిక్స్ కోఆర్డినేషన్' మొదటి త్రైమాసిక సమావేశం
- గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై తీవ్ర చర్యలు
- నిర్మూలనకు సీఎస్ ఆదేశాలు



అమరావతి

2026 సంవత్సరానికి సంబంధించిన 'నార్కోటిక్స్ కోఆర్డినేషన్' మొదటి త్రైమాసిక సమావేశం ఏపీ సచివాలయంలో సీఎస్ సాయి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ సాయి ప్రసాద్ అధికారులతో మాట్లాడుతూ మాదకద్రవ్యాలు కేవలం ఒకటి లేదా రెండు శాఖల సమస్యలు కాదని, ఇవి సమగ్రంగా ఒక సామాజిక సమస్యగా మారాయని, అందుకే వీటిని నియంత్రించేందుకు - మిగతా3లో

# ఝూల్ మురీ ఘాటు టీఎంసీకి తగిలింది

బంగాల్‌లో రెండో దశ ఎన్నికల వేళ అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను ఇటీవల ఝూల్ మురీ తిన్నానని అయితే ఆ ఘాటు మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, మహా జంగిల్ రాజ్?ను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. బంగాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నదియా జిల్లా కృష్ణానగర్‌లో జరిగిన బహిరంగసభలో పాల్గొన్న ప్రధాని, టీఎంసీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బంగాల్?లో బీజేపీ విజయం సాధిస్తుందని, మే 4న స్వీట్లు పంచుతామని అన్నారు.

"మీరు శాయశక్తులా కృషి చేసి బంగాల్‌లో బీజేపీ–బీజేపీ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బంగాల్‌లో బీజేపీ విజయ సంబరాలు జరుగుతాయి. స్వీట్లతో పాటు ఝూల్‌మురిని కూడా పంపిణీ చేస్తారు. ఈ ఝూల్‌మురి కొందరికి భారీ షాక్ కూడా ఇచ్చింది. నేను ఝూల్‌మురి తిన్నాను, కానీ ఆ 'ఝూల్' (ఘాటు) టీఎంసీకి తగిలింది. పదిహేనేళ్ల క్రితం ప్రజలు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా నిలిచారు. ఈ రోజు వారంతా టీఎంసీ 'జంగిల్ రాజ్'కు వ్యతిరేకంగా నిలబడుతున్నారు. అణచివేతకు పాల్పడేవారు, అవినీతిపరులు తప్పక జవాబుదారీగా ఉంటారు. 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' (అందరితో కలిసి, అందరి వికాసం) మా మంత్రం. కానీ టీఎంసీ మాత్రం 'ఘుస్‌పైఠియోం కా సాత్, ఘుస్‌పైఠియోం కా వికాస్' (చొరబాటుదారులతో కలిసి, చొరబాటుదారుల వికాసం) అనే సిద్ధాంతాన్ని నమ్ముతుంది. వారు చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తారు. మే 4 తర్వాత బంగాల్‌లో సుపరిపాలన అమలులోకి వస్తుంది."

**ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా**



**తెరవదు: మోదీ జోస్యం**

బంగాల్‌లో ఈసారి బీజేపీ సర్కార్ అధికారం చేపట్టడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తంచేశారు. ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవబోదని జోస్యం చెప్పారు. చొరబాటుదారులకు మద్దతిస్తున్న టీఎంసీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. బీజేపీ అధికారం చేపట్టాక జ.నూ.నూ.కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుందన్నారు. శరణార్థులందరికీ భారత పౌరుల మాదిరిగా పౌరసత్వ పత్రాలు మంజూరు చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మతువా, నమశూద్ర వర్గాలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు.

"మతువా, నమశూద్ర, శరణార్థి కుటుంబాలు టీఎంసీకి భయపడాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడానికి నేను వచ్చాను. ఎవరూ మీకు హాని కలిగించలేరు. ఆశ్రయం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ మోదీ అండగా నిలుస్తారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జానూ కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియ వేగవంతం చేస్తాం. ప్రతి భారతీయ పౌరుడికి లభించే ప్రతి హక్కు, ప్రయోజనం మీకు కూడా లభిస్తుంది. ఇదే మోదీ ఇస్తున్న హామీ. మోదీ ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో లోకల్‌ను వోకల్‌గా, వోకల్‌ను గ్లోబల్‌గా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే టీఎంసీ ప్రభుత్వం మొత్తం బంగాల్‌లో ఈ 15ఏళ్లలో ఒకే పనిచేసింది. ఒక జిల్లా, ఒక సిండికేట్. ఈ సిండికేట్‌ను వ్యాపారులు ఏర్పాటుచేస్తారు. ఈ సిండికేట్ ద్వారా బంగాల్‌ను లూటీ చేస్తారు." అని ప్రధాని మోదీ అన్నారు.

అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో భారీగా ఓటు వేసినందుకు బంగాల్ ప్రజలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇప్పటివరకు నమోదైన ఓట్ల గణాంకాలు మార్పు కోసం లభించిన అఖండమైన తీర్పునకు సూచిక అని పేర్కొన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో ఓటు వేయడానికి వచ్చినప్పుడల్లా బీజేపీ నిర్ణయాత్మక విజయాలు సాధించిందని ఆయన చెప్పారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించినందుకు ఎన్నికల సంఘాన్ని కూడా ప్రశంసించారు. "ఈరోజు బంగాల్‌లో మొదటి దశ పోలింగ్ జరుగుతోంది. తమిళనాడులో కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఓటర్లందరికీ నా శుభాకాంక్షలు. ఈసారి ప్రతి ఒక్కరూ కొత్త ఓటింగ్ రికార్డులు సృష్టించాలని నేను కోరుతున్నాను. గత 50 ఏళ్లలో హింసను తక్కువ స్థాయికి పరిమితం చేసిన మొదటి ఎన్నిక ఇదేనని నేను చెప్పాలనుకుంటున్నాను. లేకపోతే, ప్రతి వారం ఎవరో ఒకరిని ఉరితీసేవారు, అది ఆత్మహత్య అని చెప్పుకునేవారు. ఒకరకమైన గూండాల పాలన ఉండేది. మరోసారి ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టినందుకు ఎన్నికల సంఘానికి నేను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను." అని ప్రధాని మోదీ అన్నారు.

# ట్రంప్ రీపోస్ట్‌ను చూశాం.. దాన్ని అక్కడే వదిలేస్తున్నాం

భారత్, చైనాలను కించపరిచే వ్యాఖ్యలతో కూడిన ఒక వీడియోను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో రీపోస్ట్ చేసిన అంశంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఆ అంశంతో కూడిన కొన్ని వార్తా నివేదికలను చూశామని, దాన్ని అక్కడే వదిలేస్తున్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఈ అంశంపై మరింత వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు. గురువారం రోజు దిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రణధీర్ జైస్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఆయన కీలక ప్రకటన చేశారు. ఇరుదేశాలకు ఉమ్మడి ప్రయోజనాన్ని అందించే సమతూకమైన ట్రేడ్ డీల్‌ను కుదుర్చుకునే దిశగా చర్చలు జరుపుతున్నామని వెల్లడించారు. భారత్ – అమెరికా ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాల్లోనూ స్థిరమైన పురోగతి జరుగుతోందని రణధీర్ జైస్వాల్ తెలిపారు. సమగ్ర వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ప్రస్తుతం ఇరుపక్షాలు చర్చలు జరుపుతున్నాయని ఆయన చెప్పారు.

**ఇరుదేశాల ఆందోళనలు, ప్రాధాన్యాలపై చర్చ**

"భారత్ – అమెరికా మధ్య సంప్రదింపులు నిర్మాణాత్మకంగా జరుగుతున్నాయి. ఇరుదేశాలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలకు పరిష్కారాలను వెతకడంపై భారత్, అమెరికా ప్రతినిధులు ఫోకస్ పెట్టారు. రెండు దేశాలకు చెందిన ప్రాధాన్య రంగాలు సైతం ఈ చర్చల్లో ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ఇక ఇద్దట సమయంలో ఆర్థిక సహకారాన్ని పెంచుకోవడంపైనా దృష్టి పెట్టాం. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని గణనీయంగా పెంచుకోవాలనే



పెద్ద సంకల్పంతో ఈ చర్చలు జరుగుతున్నాయి. ఇరుదేశాలు 2030 నాటికి రూ.47 లక్షల కోట్ల (500 బిలియన్ డాలర్ల) ద్వైపాక్షిక వాణిజ్యం చేయాలనే లక్ష్యంతో ఉన్నాయి. ఇంతకుముందు భారత్ – అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర ఒప్పందంలోనూ దీని ప్రస్తావన ఉంది" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

**ఒప్పందం ఖరారు ప్రక్రియ తుదిదశకు**

వాణిజ్య ఒప్పందంపై ఏప్రిల్ 20 నుంచి 22 వరకు వాషింగ్టన్ డీసీ వేదికగా భారత్, అమెరికా ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ చర్చలతో ముడిపడిన అంశాలపై అమెరికా సీనియర్ అధికారి ఒకరు మంగళవారం(ఏప్రిల్ 21న) కీలక ప్రకటన చేశారు. వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకునే దిశగా భారత్, అమెరికాలు పురోగతిని సాధించాయని ఆయన వెల్లడించారు. ఇరుదేశాల ప్రతినిధులు సానుకూల వాతావరణంలో, ఫలవంతంగా చర్చలు జరుపుతున్నారని తెలిపారు. ఈ చర్చల వివరాలు తెలిసిన మరో అమెరికన్ అధికారి మాట్లాడుతూ, వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చాలా కీలకమైన సమస్యలు ఇప్పటికే పరిష్కారమయ్యాయని చెప్పారు. ఇరుపక్షాలు ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు దగ్గరలో ఉన్నాయన్నారు. ఒప్పందం ఖరారు ప్రక్రియ చాలా వరకు పూర్తయిందని, అసంపూర్తిగా మిగిలిన అంశాలేవీ పెద్దగా లేవని పేర్కొన్నారు. మిగిలిపోయిన అంశాలపై భారత్ – అమెరికా మధ్య తదుపరి దశల్లో జరగనున్న చర్చల్లో ప్రస్తావన వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**ట్రంప్ రీపోస్ట్ చేసిన వీడియోలో ఏముంది ?**

అమెరికాలోని భారతీయులు, చైనీయుల పిల్లలకు జన్మతహ అమెరికన్ పౌరసత్వం లభిస్తుండటంపై ప్రముఖ రేడియో హోస్ట్ మైఖేల్ సావేజ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వీడియోను ట్రూత్ సోషల్‌లో ప్రెసిడెంట్ ట్రంప్ రీపోస్ట్ చేశారు. భారతీయులు, చైనీయులు అమెరికా న్యాయ వ్యవస్థలోని లొసుగులను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇందులో భాగంగానే మహిళలను 9వ నెల గర్భంతో ఉన్న టైంలో అమెరికాకు తీసుకొస్తున్నారని మైఖేల్ సావేజ్ విమర్శించారు. న్యాయపరమైన ఈ లొసుగు వల్లే భారత్, చైనా లేదా ఈ భూమ్మీద ఉన్న మరేదైనా నరకప్రాయమైన ప్రదేశం నుంచి జనాలంతా కుటుంబాలను అమెరికాకు తీసుకొస్తున్నారని చెప్పారు. ఈ వ్యాఖ్యల వీడియోను అమెరికా ప్రెసిడెంట్ హోదాలో ఉన్న ట్రంప్ రీపోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది.

# ఉత్తరాఖండ్‌లోని ఘోర ప్రమాదం

ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది చంబా–కోటి రహదారిపై ప్రయాణిస్తున్న ఓ వాహనం నియంత్రణ కోల్పోయి సుమారు 300 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది మృతిచెందగా పలువురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో వాహనంలో 10 మంది ఉన్నట్లు తెలుస్తోంది. వాహనంలోని వారు హరిద్వార్‌లో ఒక అంత్యక్రియల కార్యక్రమాన్ని ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. క్షతగాత్రులను స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలిలో ూణ=ఖీ బృందం సహాయకచర్యలు చేపట్టింది. ఈ దుర్ఘటనపై స్పందించిన సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు.

"ప్రమాదం జరిగిన వాహనంలో మొత్తం 10 మంది ప్రయాణికులు ఉన్నారు. హరిద్వార్ నుంచి తిరిగి వస్తుండగా మధ్యాహ్నం సుమారు 3:00 గంటల సమయంలో ఆ బృందం అగ్రాఖల్ సమీపంలో భోజనం కోసం ఆగారు. ఆ తర్వాత చంబా–కోటి రహదారిపై ఉన్న నైల్ గ్రామం వద్ద ఆ వాహనం ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది మరణించగా, ఇద్దరు గాయపడ్డారు. బాధితులందరూ ఘన్సాలిలోని నైల్‌చామికి చెందినవారే. గాయపడిన ఇద్దరినీ జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. మరణించినవారికి సంబంధించిన పోస్ట్‌మార్టం ప్రక్రియలు ప్రస్తుతం జరుగుతున్నాయి."

"ప్రమాద సమాచారం అందిన వెంటనే ఒక వైద్య బృందాన్ని పంపాము. ఆ తర్వాత గాయపడిన ఇద్దరు వ్యక్తులు '108' అంబులెన్స్ సేవ ద్వారా ఆసుపత్రికి చేరుకున్నారు. వారికి వెంటనే చికిత్సను అందించాం. క్షతగాత్రులకు వైద్య సేవలు అందించేందుకు నిపుణులను అందుబాటులో ఉన్నారు. ప్రస్తుతం క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఎక్స్–రేలు, అవసరమైన రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి సమగ్ర చికిత్స అందిస్తున్నాం" అని జిల్లా ఆసుపత్రి ముఖ్య వైద్య పర్యవేక్షకుడు డాక్టర్ అమిత్ రాయ్ అన్నారు.

**సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి**



మరోవైపు చంబా వద్ద జరిగిన దుర్ఘటనపై సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు. "చంబా ప్రాంతంలో నైల్–కోటి కాలనీ రహదారిపై జరిగిన వాహన ప్రమాదం అత్యంత బాధాకరం. ఈ ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను. గాయపడిన వారికి సరైన వైద్య చికిత్స అందించాలని చూడాలని అధికారులను ఆదేశించాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను." అని సీఎం పుష్కర్? సింగ్ దామీ అన్నారు.

**లోయలో పడ్డ బస్సు– 15మంది మృతి– పలువురికి గాయాలు**

అంతకుముందు సోమవారం జమ్ముకశ్మీర్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఉధమ్ జిల్లాలో ఉదయం ప్రయాణికుల బస్సు లోయలోపడి 15 మంది మృతి చెందగా, అనేక మంది గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, రామ్‌నగర్ గ్రామం నుంచి ఉధమ్‌పూర్‌కు వెళ్తుండగా బస్సు ప్రమాదం జరిగింది. ఉదయం 10 గంటల సమయంలో కాగోర్ట్ గ్రామం సమీపంలో ఉన్న ఒక ప్రమాదకరమైన మలుపు వద్ద కొండపై నుంచి బస్సు లోయలో పడిపోయింది. వెంటనే సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించగా, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## భారతీయులకు బిగ్ రిలీఫ్ ఇచ్చిన ఫ్రాన్స్



భారతీయులకు ఫ్రాన్స్ గుడ్‌న్యూస్ చెప్పింది. భారత పౌరులకు విమానాశ్రయ ట్రాన్సిట్ వీసా అవసరాన్ని ఫ్రాన్స్ ఎత్తివేసింది. ఈ ఏడాది ఆరంభంలో భారత పర్యటన సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఇచ్చిన హామీకి అనుగుణంగా ఈ నిర్ణయం వెలువడింది. భారత్‌లోని ఫ్రాన్స్ రాయబార కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. "2026 ఏప్రిల్ 10 నుంచి సాధారణ పాస్‌పోర్ట్ కలిగిన భారతీయ పౌరులు ఫ్రాన్స్ భూభాగంలోని విమానాశ్రయాల అంతర్జాతీయ జోన్ గుండా ప్రయాణించేటప్పుడు ఇకపై విమానాశ్రయ ట్రాన్సిట్ వీసా కలిగి ఉండాల్సిన అవసరం లేదు. మూడో దేశానికి వెళ్లే మార్గంలో ఫ్రాన్స్ విమానాశ్రయంలో లేఓవర్ సమయంలో అంతర్జాతీయ జోన్‌లో ఉండే ప్రయాణికులకు ఈ చర్య వర్తిస్తుంది." అని ఇండియాలోని ఫ్రాన్స్ ఎంబసీ ప్రకటనలో పేర్కొంది. ఈ నిర్ణయంతో ఫ్రాన్స్ మీదుగా ఇతర దేశాలకు ప్రయాణించే భారతీయులకు ఊరట లభించనుంది. సమయం, ఖర్చు కూడా తగ్గుతుంది.

**ఫ్రాన్స్ నిర్ణయాన్ని స్వాగతించిన భారత్**

అయితే ఫ్రాన్స్ విమానాశ్రయాల గుండా ప్రయాణించే భారత పౌరులకు వీసా రహిత రవాణా సౌకర్యాన్ని అమలులోకి తీసుకురావడాన్ని భారత్ స్వాగతించింది. ఈ ఏడాది ఆరంభంలో ముంబయిలో ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌ల మధ్య జరిగిన సమావేశంలో భారత పాస్‌పోర్ట్ హోల్డర్లకు ట్రాన్సిట్ వీసా అవసరాన్ని తొలగించే విషయం చర్చకు వచ్చినట్లు తెలిపింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ఇప్పుడు ఈ ఒప్పందాన్ని అమల్లోకి తెచ్చిందని పేర్కొంది. విమాన మార్గంలో ఫ్రాన్స్ ప్రధాన భూభాగం గుండా ప్రయాణించే భారత పౌరులకు ఇకపై ట్రాన్సిట్ వీసా అవసరం ఉండదని స్పష్టం చేసింది. ఈ మేరకు వీక్లీ ప్రెస్ బ్రీఫింగ్‌లో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వ్యాఖ్యానించారు.

**'ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుంది'**

ట్రాన్సిట్ వీసా విషయంలో ఫ్రాన్స్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, ఫ్రాన్స్‌ల మధ్య ఉన్న శాశ్వత భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తుందని రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయం ప్రజల సులభతర రాకపోకలకు మరింత సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ప్రారంభంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన చర్చలకు అనుగుణంగానే ఈ నిర్ణయం వెలువడిందని పేర్కొన్నారు. కొత్త నిబంధన ప్రకారం, సాధారణ పాస్‌పోర్ట్ ఉన్న భారతీయ పౌరులు ఫ్రాన్స్‌లోని విమానాశ్రయాల్లో వేచి ఉండి, అక్కడి నుంచి మూడో దేశానికి వెళ్లేందుకు ట్రాన్సిట్ వీసా అవసరం లేదు. అయితే ప్రయాణికులు విమానాశ్రయంలోని అంతర్జాతీయ జోన్ దాటి బయటకు వెళ్లకూడదు. కేవలం లే ఓవర్ సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో ఉండే వారికి మాత్రమే ఈ సౌలభ్యం వర్తిస్తుంది. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత పర్యటన సందర్భంగా ఇండియన్స్‌కు ప్రయాణ నిబంధనలు సులభతరం చేస్తామని ప్రకటించారు. ఆ దిశగా తాజాగా నిర్ణయం తీసుకున్నారు.

ఇటీవల కాలంలో భారత్, ఫ్రాన్స్ మధ్య సంబంధాలు మరింత మెరుగుపడ్డాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ ఈ ఏడాది ప్రారంభంలో భారత్‌లో పర్యటించారు. ముంబయిలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. పలు అంశాలపై ఇరు దేశాధినేతలు చర్చలు జరిపారు. ఈ క్రమంలో భారతీయ ప్రయాణికులకు ఊరట కల్పించే ట్రాన్సిట్ వీసా నిబంధనల్లో మార్పులకు మేక్రాన్ అంగీకారం తెలిపారు. అలాగే, దిల్లీలో జరిగిన ఏఐ శిఖరాగ్ర సమావేశంలోనూ భారత్‌పై మేక్రాన్ ప్రశంసల వర్షం కురిపించారు. భారత్‌లో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేథల పురోగతిని ప్రశంసించారు. 140 కోట్ల ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీని తీసుకువచ్చిందని తెలిపారు. పదేళ్ల క్రితం ముంబయిలోని ఒక చిల్లర దుకాణదారుడు బ్యాంకు ఖాతా తెరవలేకపోయాడని, ఇప్పుడు అదే వ్యక్తి, తన ఫోన్‌లో డిజిటల్ చెల్లింపులను చేస్తున్నాడని అన్నారు.

## హోర్ముజ్‌లో మందుపాతరలు అమర్చే నౌకల్ని పేల్చేయండి..

హోర్ముజ్ జలసంధి పరిధిలో మందుపాతరలు అమర్చేందుకు ప్రయత్నించే ఏ నౌకనైనా పేల్చేయాలి అని అమెరికన్ నేవీని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. అంతేకాదు.. ఆ నౌకలోని సిబ్బందిని సైతం అంతం చేయాలని సూచించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్ ద్వారా గురువారం ఈ అంశంపై ప్రకటన చేశారు. హోర్ముజ్ జలసంధి పరిధిలో, సముద్రంలో ఇరాన్ భారీ స్థాయిలో మందుపాతరలు అమర్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. "హోర్ముజ్ జలసంధి వద్ద సముద్రం లోపల మందుపాతరలు అమర్చేందుకు ప్రయత్నించే ఏ నౌకనైనా, చిన్న బోటు అయినా.. పేల్చేయాలని అమెరికన్ నేవీని ఆదేశించా. అందులోని సిబ్బందిని కాల్చి చంపమన్నా. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదు. అంతేకాదు.. మా మైన్ స్వీపర్స్ హోర్ముజ్‌లోని మైన్స్ తొలగిస్తున్నారు. ఈ పని మూడురెట్లు వేగంతో కొనసాగుతుంది" అంటూ ట్రంప్ ప్రకటించారు. హోర్ముజ్ వద్ద అమర్చిన మైన్స్‌ను తొలగించే ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్–అమెరికా మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోంది. అయితే, చర్చల విషయంలో మాత్రం స్పష్టత రావడం లేదు. చర్చలకు అమెరికా సిద్ధంగానే ఉన్నప్పటికీ.. ఇరాన్ మాత్రం అమెరికా డిమాండ్లను అంగీకరించడం లేదు. శుక్రవారమే చర్చలు జరుగుతాయని ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఇరాన్ ఈ విషయంలో ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు.

## మేధావుల అభిప్రాయాలను గౌరవిస్తాం

శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళల పట్ల వివక్ష కేసులో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. మేధావులు, న్యాయకోవిదులు ప్రముఖుల అభిప్రాయాలను గౌరవిస్తామని, అంతే కానీ వాట్సప్ యూనివర్సిటీ ప్రచారాన్ని మాత్రం అంగీకరించలేమని వెల్లడించింది. గురువారం మరోసారి విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఈ ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్? ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్, జస్టిస్? ప్రసన్న బి. వరలే, జస్టిస్? ఆర్. మహాదేవన్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి సభ్యులుగా ఉన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా కాంగ్రెస్ నాయకుడు శశి థరూర్ రాసిన ఒక వ్యాసాన్ని దావూదీ బోహ్రా సమాజం తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ ప్రస్తావించారు. మతపరమైన విషయాల్లో న్యాయవ్యవస్థ పాటించాల్సిన సంయమనం గురించి కాంగ్రెస్ నాయకుడి వ్యాసం చర్చించిందని ధర్మాసనానికి తెలిపారు. దీనిని వివరిస్తూ జ్ఞానంతో కూడిన వివరణ ఎక్కడి నుంచి వచ్చినా దానిని స్వాగతించాలని సుప్రీం కోర్టులో వాదించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం "మేం ఆ అభిప్రాయాలను గౌరవిస్తాం కానీ అవన్నీ వ్యక్తిగతమైనవాటిగానే పరిగణిస్తాం. ఇవన్నీ న్యాయపరమైన నిర్ణయాలపై ఎలాంటి ప్రభావం చూపవు" అని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే స్పందించిన జస్టిస్ బీవీ నాగరత్న వాట్సప్ యూనివర్సిటీ నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రం అంగీకరించలేమని చమత్కరించారు. అయితే, ఏ విశ్వవిద్యాలయం మంచిది, చెడ్డది అని చర్చించే విషయాల్లో తాను లేనని, అది ఈ చర్చకు నిజంగా అప్రధానమైనదని న్యాయవాది కౌల్ అన్నారు. జ్ఞానం, సమాచారం ఏ మూలం నుంచి వచ్చినా, ఏ దేశం నుంచి వచ్చినా, ఏ విశ్వవిద్యాలయం నుంచి వచ్చినా దానిని స్వాగతించాలని చెప్పారు.

# కార్పెంటర్ సూరిబాబు అకాల మరణం

: యూనియన్ ఘన నివాళి

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కార్మికులకు అండగా ఉంటాం: మండల అధ్యక్షులు అమరవరపు రాము



**ఎటపాక, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని కృష్ణవరం గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన వడ్రంగి కార్మికుడు సోయం సూరిబాబు (50) బుధవారం నాడు ఆకస్మికంగా మృతి చెందారు. నిన్నటి వరకు తమతో కలిసి పని చేసిన తోటి కార్మికుడు విగతజీవిగా పడి ఉండటం చూసి స్థానిక కార్మికులు కన్నీటి పర్యంతమయ్యారు. సూరిబాబు మరణవార్త తెలిసిన వెంటనే ఎటపాక మండల కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు అమరవరపు రాము, కోశాధికారి చీరాల వీరయ్య గురువారం కృష్ణవరం గ్రామంలోని మృతుడి నివాసానికి చేరుకున్నారు. సూరిబాబు భౌతికకాయంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. యూనియన్ ప్రతినిధులు తక్షణ సాయంగా తమ సొంత నిధుల నుండి రూ. 2,000/- నగదును మృతుని భార్యాపిల్లలకు అందజేశారు. కష్టకాలంలో ఆదుకున్న యూనియన్ నాయకుల దాతృత్వాన్ని గ్రామస్థులు అభినందించారు. అనంతరం యూనియన్ అధ్యక్షులు అమరవరపు రాము మాట్లాడుతూ.. "సూరిబాబు క్రమశిక్షణ కలిగిన కార్మికుడని, ఆయన మరణం కార్పెంటర్ యూనియన్‌కు తీరని లోటు" అని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి యూనియన్ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి చీరాల వీరయ్యతో పాటు తుర్రం చిట్టయ్య, మేటికోటి విజయకుమార్, గొల్లపల్లి సత్యనారాయణ, గ్రామస్తులు, బంధువులు, తోటి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ వర్గపోరుతో సీసీ రోడ్ల పనులు నిలిపివేత దురదృష్టకరం

– సీపీఐ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలో మంజూరైన 3 కోట్ల రూపాయల సీసీ రోడ్ల పనులు టీడీపీ నాయకుల వర్గపోరు కారణంగా నిలిచిపోవడం దురదృష్టకరమని, అధికారుల పర్యవేక్షణతో తక్షణమే పనులు ప్రారంభించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పట్టణ సమితి ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో మరియు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ, బద్వేల్ పట్టణంలోని వివిధ వార్డులలో జూరా, ధూరా కింద మంజూరైన 3 కోట్ల రూపాయల సీసీ రోడ్ల పనులకు రాజకీయ గ్రహణం పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిపూజలకు ఎవరిని పిలవాలనే విషయంలో టీడీపీ వర్గపోరుతో పనులు జాప్యం అవుతున్నాయని తెలిపారు. ప్రోటోకాల్ లేని ఏ ఒక్కరినీ భూమిపూజలకు పిలవకుండా, అధికారుల పర్యవేక్షణలోనే సీసీ రోడ్ల నిర్మాణం కొనసాగించాలని డిమాండ్ చేశారు. బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి గారితో మాట్లాడి నిధులు మంజూరు చేయించడంలో ఈ వర్గాలు పోటీ పడితే బాగుంటుందని హితవు పలికారు. అరకొర పనుల ప్రారంభోత్సవాలకు పోటీ పడటం "నవ్విపోదురు గాక నాకేంటి" అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీలో జరుగుతున్న సెంటర్ లైటింగ్ పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ స్థానికుడు కావడంతో వారి బంధువులకు పలు పనులు అప్పగించారని ప్రజలు చర్చించుకుంటున్నారని, అంతేకాకుండా మున్సిపాలిటీ కార్మికుల చేత పనులు చేయిస్తూ, వేసిన రోడ్లు కూడా నాసిరకంగా ఉన్నాయని విమర్శించారు. బద్వేల్ పట్టణ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా అందరూ దోహదపడాలని, వర్గపోరుతో అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దని కోరారు. తక్షణమే ఆగిపోయిన సీసీ రోడ్ల పనులను ప్రారంభించకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, పట్టణ కార్యదర్శి బాలు, ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేల్, పట్టణ సహాయ కార్యదర్శి పొంగూరు నాగరాజు, జిల్లా సమితి సభ్యులు పడిగె వెంకటరమణ, జి.ఎల్. నరసింహ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయి విద్యాబోధనే లక్ష్యంగా శ్రీ మారుతి విద్యా మందిర్

– శ్రీ మారుతి విద్యా మందిర్ కరస్పాండెంట్ బ్రహ్మానంద రెడ్డి


**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణం బయనపల్లె సమీపంలోని శివరామ నగర్‌లో నాలుగు ఎకరాల విశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ మారుతి విద్యా మందిర్ ను కరస్పాండెంట్ బ్రహ్మానంద రెడ్డి దంపతులు గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ చిన్న పట్టణమైనప్పటికీ ఈ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యాబోధనను అందించాలనే సంకల్పంతోనే ఈ పాఠశాలను నిర్మించామని బ్రహ్మానంద రెడ్డి గారు తెలిపారు. 23 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో మా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఒక స్థాయిలో ఉన్నందుకు గర్వంగా ఉంది" అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నూతన టెక్నాలజీని విద్యార్థులకు పరిచయం చేస్తూ, సిటీ స్థాయి ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ ప్రాంత విద్యార్థులకు విద్యాబోధన అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జ్యోతి ప్రజ్వలన, వేద మంత్రాల నడుమ నూతన పాఠశాలను ప్రారంభించారు. యూకేజీ నుండి 10వ తరగతి వరకు హాస్టల్ వసతితో పాటు టెక్నాలజీ, క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ పాఠశాలను తీర్చిదిద్దినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా డీఎస్పీ పల్లెం శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై, బ్రహ్మానంద రెడ్డి గారి విద్యా సేవలను కొనియాడారు. స్థానిక అతిరథ మహారథులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన కృషిని అభినందించారు.






# శ్రీ మాల పేట కనకదుర్గమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి ఏప్రిల్ 23** మెలియాపుట్టి మండల కేంద్రంలో శ్రీ మాల పేట కనకదుర్గమ్మ ఆటో యూనియన్ సంక్షేమ సంఘం... ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై అమీర్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయనకు ఆటో యూనియన్ సంఘం వారు దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై అమీర్ మాట్లాడుతూ వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా ఈరోజు మెలియాపుట్టి మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఆటో కార్మికులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఇలాంటి మంచి పనులు చేస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. ఆటో యూనియన్ సంక్షేమ సంఘం వారు ఉపాధి వేతన దారులకు, నిత్యం ప్రయాణిస్తున్న ప్రయాణికులకు చల్లని మజ్జిగ, కూలింగ్ వాటర్ ప్రతిరోజు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాల పేట కనకదుర్గమ్మ ఆటో యూనియన్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ సుగ్గు లక్ష్మి కాంత్ రెడ్డి బసవ సంతోష్ కుమార్ రెడ్డి, కర్రీ రాము, రెడ్డి, అనపాన రామ్ రెడ్డి, జీరి వాసు రెడ్డి, బంగారు తేజ రావు, బంగారు బుజ్జి, నడిమింటి పాల్గొన, తదితరులు పాల్గొన్నారు.





## మెలియాపుట్టి: ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి.



**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 23** మెలియాపుట్టి మండల పరిధిలో గురువారం పడ్డ గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ గా తహసీల్దార్ బి. పాపారావు బాధ్యతలు స్వీకరించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని కార్యదర్శికి ఆదేశించారు. అంతేకాదు ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తహసీల్దార్ బి. పాపారావు అన్నారు

## అనారోగ్యం తోఉన్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు




**బనగానపల్లె ఎప్రిల్ = 23 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు,జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ అనారోగ్యం కారణంగా జరిగిన శస్త్ర చికిత్స నుండి త్వరగా కోలుకోని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని బనగానపల్లె పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం లో జనసేన పార్టీ బనగానపల్లె నియోజకవర్గ నాయకులు భాస్కర్ జనసేన నాయకులతో కలిసి శ్రీ పవన్ కళ్యాణ్ గారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజల ప్రార్థనలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో అంకితం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్షావలి, రాఘవేంద్ర, సునీల్ మణికంఠ, సుబ్బరాయుడు, కార్తీక్, శ్రీనివాసులు, నాగేంద్ర, సుధాకర్, రామకృష్ణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు

## ఎండదెబ్బకు ఉపాధి కూలీ మృతి

మద్దయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

పని ప్రదేశాల్లో సౌకర్యాల కల్పనలో వైఫల్యంపై 'బికేయంయు' ఆగ్రహం



**నంద్యాల (రుద్రవరం) ప్రజాజ్యోతి ఎప్రిల్ = 23** నంద్యాల జిల్లా రుద్రవరం మండలం కోటకొండ గ్రామంలో ఉపాధి పనులకు వెళ్లిన కుమ్మరి పెద్దమద్దయ్య (73) వడదెబ్బతో మృతి చెందడంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మద్దయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో ఉపాధి పనులు ప్రారంభమైనప్పటికీ, క్షేత్రస్థాయిలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. బుధవారం ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో పని చేస్తూ పెద్దమద్దయ్య ఒక్కసారిగా వాంతులు చేసుకుని కుప్పకూలిపోయారు. తోటి కూలీలు ఆయనను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందన్నారు. పని ప్రదేశాల్లో కనీసం తాగునీరు, నీడ కోసం చలువ పందిళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించకపోవడం వల్లే ఈ ప్రాణ నష్టం సంభవించిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మద్దయ్య కుటుంబానికి భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అలాగే జిల్లావ్యాప్తంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు.

## పెట్రోల్ డీజిల్ కొరత సమస్యను తొందరగా పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య డిమాండ్



**బనగానపల్లె ఎప్రిల్ ప్రజాజ్యోతి** సిపిఐ మండల కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ నిన్నా ఈ రోజు బనగానపల్లె పట్టణంలో పరిసరాల్లో ఉన్న పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మండే కొలిమిలా ఉన్న ఎండల్లో ఒక్క లీటర్ పెట్రోల్ కోసం దాదాపుగా రెండు గంటలు ఎండలో పడిగాపులు గాసిన దొరకడం లేదు చివరికి పెట్రోల్ బంక్ యజమానులు నో స్టాక్ బోర్డు పెట్టి ప్రజలను తీవ్రంగా నిరాశకు గురి చేస్తున్నారు ఒకవైపు ఇంటెలిజెన్స్ వర్గాలు డీజిల్ పెట్రోల్ కొరత వస్తుందని చెప్పిన బూటకపు అబద్దాలతో పెట్రోల్ డీజిల్ కొరతలేదని ప్రజల్ని మభ్యపెట్టి మోసం చేస్తా ఉన్నారు ఎన్నికల్లో మాది డబల్ ఇంజన్ సర్కార్ అని నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచుతామని అన్ని విషయాలు మేమే చూసుకుంటాం అని అచ్చేది ఆగే హై అని చెప్పిన బిజెపి ప్రభుత్వం నేడు ప్రజలకు సచ్చేదినం తెచ్చింది రైతులు వ్యాపారస్తులు విద్యార్థులు యువకులు పెట్రోల్ కొరతతో ఎక్కడ బండ్లు అక్కడ ఆగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యపై తొందరగా నిర్ణయం తీసుకొని ప్రజలకు న్యాయం చేస్తారని లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ప్రజలను కలుపుకొని ఉద్యమంలోకి వస్తామని వారు హెచ్చరించారు

# ప్రజలకు శుద్ధి జలాల అందించడమే లక్ష్యం

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**నంద్యాల ఎప్రిల్ = 23 ప్రజాజ్యోతి** నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఉన్న బడుగు బలహీన వర్గాల కాలనీలలోని ప్రజలకు, పాఠశాలల విద్యార్థులకు శుద్ధి చేసిన వాటర్ అందించేందుకు కృషి చేస్తున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం తలముడిపి గ్రామంలో ఎంపీ నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. గ్రామాల ప్రజలు కూడా ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్వాహణ, వాటి చుట్టూ మురుగునీరు నిల్వ ఉండకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తాగునీరు వృధా చేయవద్దని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.అనంతరం తలముడిపి గ్రామంలోని ఉమా సహిత జటేశ్వర స్వామి వార్ల ధ్వజ స్థంభం ప్రతిష్ట పూజ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని, హోమం, అభిషేకం అనంతరం దర్శనం చేసుకున్నారు. గ్రామ టీడీపీ నాయకులు సీతారామిరెడ్డి, కాతా



అంకిరెడ్డి, స్వామిరెడ్డి లు గ్రామంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఘన స్వాగతం పలికారు. మిడ్తూరు మండలం వీపనగండ్ల గ్రామంలో గురువారం నాభిశిలా ప్రతిష్ట ( బొడ్రాయి ) మహోత్సవంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని బొడ్రాయికి విశేష పూజలు చేసి దర్శనం చేసుకున్నారు. వీపనగండ్ల గ్రామంలో కూడా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి అపూర్వ స్వాగతం పలికి సన్మానం చేశారు. గ్రామ టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి, పుల్లారెడ్డి లు, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ మహేష్ నాయుడు, గుణశేఖర్ రెడ్డి, రఘురామిరెడ్డి. స్వామిరెడ్డి



తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామాలయ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మురళిరాజు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం తాడువాయి గ్రామంలో శ్రీ సీతారాములు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు శ్రీ రామాలయ విగ్రహల,శిఖరకలశ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సీతారాములు వారి దర్శనం చేసుకొని ఆలయ కమిటీ సభ్యులకు అన్నదానానికి 10,000 రూపాయలు విరాళం అందజేసిన నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బౌవురువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ ,వైస్ సర్పంచ్ గెద్దం వెంకట్ రమణ ,పెద్దమల్లాపురం మాజీ సర్పంచ్ పసగొడుగులు నాగేశ్వరరావు గౌరంపేట సర్పంచ్ రామ్మిశెట్టి ఏసుబాబు ,గెద్దం చిట్టిబాబు ,వైస్సార్సీపీ నాయకులు గోనగల అజయ్ ,ఏటంశెట్టి కొండబాబు ,సింగంపల్లి సత్యనారాయణ ,ఆలయ కమిటీ సభ్యులు, తాడువాయి గ్రామ ప్రజలు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ పాండురంగ విఠలేశ్వరస్వామికి లక్షరూపాయలు విరాళంగా ఇచ్చిన సునిచ్చల్ రెడ్డి



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 23 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కోయిలకుంట్ల పట్టణానికి చెందిన పోరెడ్డి సునిచ్చల్ రెడ్డి 05-05-2026 అనగా రథోత్సవం నాడు శ్రీ పాండురంగ స్వామి గుడి దగ్గర అన్నప్రసాద వితరణకు 1,00,000/- అక్షరాల లక్ష రూపాయలు శ్రీ పాండురంగ స్వామి ఉత్సవ కమిటీకి విరాళంగా అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల సహకార సంఘం చైర్మన్ గువ్వల సుబ్బారెడ్డి గుద్దేటి వెంకటసుబ్బారెడ్డి ( గుండయ్య), కరిమద్దుల లక్ష్మి నాగేంద్రబాబు, నరసింహమూర్తి, వేణుగోపాల్ నాయుడు, కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి

**నివాళులర్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు**

**కుటుంబ సభ్యులను పరామర్శించిన వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు**

**ఎటపాక, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం కృష్ణవరం గ్రామ పంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోయం సూరిబాబు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు ( పెద్దోడు) ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చిచ్చడి రామారావు పలువురు పార్టీ నేతలు సూరిబాబుకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. సూరిబాబు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సూరిబాబు మరణం పార్టీకి తీరని లోటు అని మండల అధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



మండల ప్రధాన కార్యదర్శి ఆకుల దయాకర్, కృష్ణవరం మాజీ సర్పంచ్ కురసం కృష్ణ, సున్నం శీను, పద్దం కామేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు, చిట్టియ్య, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళ సత్యనారాయణ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు.

**సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 23.** సీపీఐ సీనియర్ నాయకుడు ఆళ్ళ సత్యనారాయణ మృతి చెందటం కమ్యూనిస్టు పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పశ్చిమ గోదావరి జిల్లా సి పి ఐ కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. పోదూరు మండలం పి.పోలవరంలో ఆళ్ళ వారి నివాసం వద్ద గురువారం జరిగిన ఆళ్ళ సత్యనారాయణ సంస్మరణ సభలో కొనాల భీమారావు పాల్గొన్నారు. తొలుత ఆళ్ళ సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ సీపీఐ పోదూరు మండల కార్యదర్శిగా, జిల్లా సమితి సభ్యునిగా పనిచేసిన ఆళ్ళ సత్యనారాయణ సీపీఐ ప్రజా ఉద్యమాలు, పోరాటాలలో క్రియాశీలక పాత్ర నిర్వహించారన్నారు. ఐదు దశాబ్దాల కాలంగా కమ్యూనిస్టు పార్టీ ఆశయసాధనే లక్ష్యంగా అంకితభావంతో అట్టడుగు,అణగారిన వర్గాల అభ్యున్నతికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. పార్టీ శ్రేణులు ఆళ్ళ సత్యనారాయణ ఆశయసాధనకు కృషిచేయాలని అయన అన్నారు. మండల సీపీఐ నాయకులు పి.సి జోషి, పంతుల మధుమూర్తి తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమాలకు హాజరైన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 23 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గం లో పలు వివాహ శుభ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవుకు మండల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి

## నియోజకవర్గంలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ. సిరిపురం తేజస్వరరావు.

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.** పాతపట్నం, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పత్రికా సమావేశంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరిపురం తేజస్వరరావు మాట్లాడుతూ, పాతపట్నం నియోజకవర్గంలో రోజురోజుకు బీజేపీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని తెలిపారు. ప్రజలు, స్థానిక నాయకులు పార్టీపై




విశ్వాసం పెంచుకుని పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం చేస్తున్న సేవలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో కూటమి భాగస్వామ్యంగా ఉన్నప్పటికీ, బీజేపీ ప్రత్యేక గుర్తింపుతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు 30,000 కుటుంబాలు పార్టీకి మద్దతుగా చేరాయని, రాబోయే రోజుల్లో ప్రతి గ్రామం, ప్రతి మండలంలో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు.అలాగే, దేశవ్యాప్తంగా చేపడుతున్న "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్" కార్యక్రమంపై ఆయన వివరించారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా, పలుచోట్ల నమోదైన ఓట్లను ఒకే పోలింగ్ బూత్‌కు అనుసంధానం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఓటర్ల జాబితాలో పారదర్శకతను తీసు కురావడం, అవకతవకలను నివారించడం కోసం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం అమలు కోసం పాతపట్నం నియోజకవర్గ బీజేపీ సమన్వయకర్తగా సిరిపురం త్రివేణిని పార్టీ అధిష్టానం నియమించిందని తేజస్వరరావు వెల్లడించారు. బూత్ లెవెల్ అధికారుల సహకారంతో ప్రతి ఓటరు తన ఓటును సరైన పోలింగ్ కేంద్రానికి అనుసంధానం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేటి నుండి పాఠశాలలకు వేసవి సెలవులు

**పిల్లల భద్రతపై తల్లిదండ్రులకు తగిన సూచనలు ఇచ్చిన మండల విద్యాధికారులు**

**హోళగుంద, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి న్యూస్ -** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు హోళగుంద మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఏప్రిల్ 24 (శుక్రవారం) నుండి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయని మండల విద్యాధికారులు సుధారాణి, కబీర్ సాబ్ ఒక ప్రకటనలో తెలిపారు.పాఠశాలలు జూన్ 12వ తేదీన పునఃప్రారంభం అవుతాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల భద్రతపై తల్లిదండ్రులకు ప్రత్యేక సూచనలు చేశారు.వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున, సెలవుల్లో విద్యార్థుల ఆరోగ్యం మరియు భద్రత విషయంలో తల్లిదండ్రులు,అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి విద్యార్థులు బయట తిరగకుండా, ఇంట్లోనే ఉంటూ ఇండోర్ గేమ్స్ ఆడుకోవాలని, చదువుపై దృష్టి సారించాలని కోరారు. సెలవుల్లో సరదా కోసం పిల్లలు చెరువులు, కాలువలు, నదులు లేదా బావుల వద్దకు వెళ్తుంటారనీ, పెద్దల పర్యవేక్షణ లేకుండా అటువంటి చోట్లకు వెళ్లడం ప్రమాదకరమని, తల్లిదండ్రులు వారిని గమనిస్తూ ఉండాలని హెచ్చరించారు.మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ నోటీసు బోర్డులపై తప్పనిసరిగా భద్రతా సూచనలను ప్రదర్శించి, విద్యార్థులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.పిల్లల భద్రతే మన ప్రాధాన్యత అనీ,సెలవులను ఆనందంగా గడపడమే కాకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల పాతపట్నం లో ఆంగ్ల భాష దినోత్సవం వేడుకలు.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.**స్థానిక ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల పాతపట్నంలో ఈరోజు అనగా ఏప్రిల్ 23న ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు శోభారాణి, డిల్లేశ్వరి, మరియు రాజారావు మాస్టారు ను ప్రిన్సిపల్ అ రత్నకుమార్ దుశ్శాలువ మరియు పుష్పగుచ్ఛాలు తో సత్కరించారు, ఈ సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయిని శ్రీమతి శోభారాణి మాట్లాడుతూ అసలు ఈ రోజు ఆంగ్ల దినోత్సవం ఎందుకు జరుపుకుంటారు అంటే ఈ రోజే పుట్టి, మరణించిన మరియు ఆంగ్ల భాషకు 1,700కు పైగా పదాలను అందించిన విలియం షేక్స్పియర్‌ను గౌరవించటానికి, ఏప్రిల్ 23న ఆంగ్ల భాషా దినోత్సవాన్ని జరుపుకుంటారు. "బ్రేక్ ది ఐస్," "వైల్డ్ గూస్ చేజ్," మరియు "హార్ట్ ఆఫ్ గోల్డ్" వంటి అనేక సాధారణ పదబంధాలు నేరుగా షేక్స్పియర్ నాటకాల నుండి వచ్చాయి అని తెలియ జేశారు.

## బీటీ రోడ్డును ప్రాంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్





**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** హిరమండలం మండలం అక్కరాపల్లి నుండి పూని పేట వయా కిట్టాల పాడు గ్రామం వరకు రూ.200 లక్షల ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్. పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం పరిధిలో అక్కరాపల్లి బీటీ రోడ్డు నుండి పూనిపేట వయా కిట్టాలపాడు పాడుగ్రామం వరకు రూ.200.00 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు.ఈ రోడ్డు నిర్మాణం ద్వారా అక్కరాపల్లి, కిట్టాలపాడు, పూనిపేట గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, రైతులకు తమ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడం మరింత సౌకర్యవంతంగా మారుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి వంటి పథకాల ద్వారా విస్తృతంగా నిధులు కేటాయిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పాతపట్నం నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన కల్పించడమే లక్ష్యం

**ఘనంగా 'పోషణ పక్వాడ' కార్యక్రమం**



**హోళగుంద, ఏప్రిల్ 23: ప్రజా జ్యోతి న్యూస్ -** మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం (6వ సెంటర్)లో ఐసీడీఎస్ సీడీపీఓ నర్సమ్మ, సూపర్వైజర్లు శిభరాణి, ఈరమ్మ ఆధ్వర్యంలో 'పోషణ పక్వాడ' కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ 9వ తేదీ నుండి ఏప్రిల్ 23వ తేదీ వరకు జరిగే ఈ పక్షోత్సవాల ముఖ్య ఉద్దేశం గర్భవతులు, బాలింతలలో పోషకాహారంపై అవగాహన కల్పించడమేనని తెలిపారు.మహిళలు గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి వారు చక్కని సూచనలు చేశారు. శిశువుల ఆరోగ్యకరమైన పెరుగుదలకు తల్లి పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని వివరించారు.గర్భవతులు మరియు బాలింతలు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారుల సూచనలను అడిగి తెలుసుకున్నారు.6వ సెంటర్ హెల్పర్ లక్ష్మితో పాటు మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో గర్భవతులకు ఉండాల్సిన సరైన పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, బాలింతలు మరియు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# కేజీబీవీ లో రూ. 2.49కోట్లతో వసతులు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్






**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** ఎల్.ఎన్. పేట లో రూ. 2.49 కోట్లతో నిర్మించిన అదనపు వసతులు, గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే ఎంజీఆర్ సమగ్ర శిక్ష నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు. పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కేజీ బీవీ జూనియర్ కాలేజీలో సమగ్ర శిక్ష 2024-25 నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులు, కంప్యూటర్ మరియు ఆర్ట్ క్రాఫ్ట్ రూములను పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమగ్ర శిక్ష నిధుల అంచనా వ్యయంతో అదనపు వసతులు గదులు కేజీబీవీ జూనియర్ కాలేజీ విద్యార్థినుల సౌకర్యార్థం రూ. 212.02 లక్షల 2.12 కోట్లు అంచనా వ్యయంతో నిర్మించిన అదనపు వసతి గదులను ప్రారంభించడం సంతోషంగా ఉంది.కంప్యూటర్ ఒ ఆర్ట్ రూములు విద్యార్థినులకు సాంకేతిక విద్యను,సృజనాత్మకతను అందించే లక్ష్యంతో రూ. 18.50 లక్షల వ్యయంతో మరియు కంప్యూటర్ రూమ్, మరియు మరో రూ. 18.50 లక్షల వ్యయంతో ఆర్ట్ ఒ క్రాఫ్ట్ రూమ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చాం.మొత్తంగా సుమారు రూ. 2.49 కోట్ల నిధులతో ఈ భవన నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేశామని ఆయన తెలిపారు.గౌ"ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, ఐటి మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం. సమగ్ర శిక్ష నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నాం. విద్యార్థినులు ఈ అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి." అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు ,విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం హుండీల లెక్కింపు



**నంద్యాల( శ్రీశైలం ) ప్రజాజ్యోతి** శ్రీశైలం దేవస్థానంలో గురువారం (23.04.2026 ) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.4,83,22,554/- లు నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 33 రోజులలో (21.03.2026 నుండి 22.04.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 162 గ్రాముల 200మిల్లీగ్రాముల బంగారు, 4కేజీల180 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 144 - యుఎస్ఏ డాలర్లు, 9870 -- శ్రీలంక రూపి, 90 -- యు.ఎ.ఇ దిర్హామ్స్, 120 - సౌదీరియాల్స్, 20 -- ఇంగ్లాండు పౌండ్స్ , 151 -- మలేషియా రింగిట్స్ , 25-- ఆస్ట్రేలియా డాలర్లు, 30 - యూరోలు, 25-- కెనడా డాలర్లు, 1 కువైట్ దినార్, 30-- న్యూజిలాండ్ డాలర్లు మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమములో పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు హుండీ లెక్కింపు పర్యవేక్షణలో పాల్గొన్నారు. హుండీల లెక్కింపులో సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు. ( కార్యనిర్వహణాధికారి ఉత్తర్వుల మేరకు) శ్రీశైలదేవస్థానం వారి ద్వారా జారీ

# చెప్పిందిఒకటి!.. చేసేదిఒకటి!..

### పొగాకురైతులను నిట్టనిలువునా ముంచిన,జి.పి.ఐ,కంపెనీ!..
### రైతులను అనేక రకాలుగా ఇబ్బందులు!..
### తెలుగుదేశం పార్టీ మండల కమిటీ!..



**వి.ఆర్.పురం,ఏప్రిల్23 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**చింతూరు డివిజన్లో వేలఎకరాల్లో పొగాకుసాగు చేసిన రైతులను జి.పి.ఐ,కంపెనీ వేధిస్తుందని,ముందుగా చేసుకున్న ఒప్పందంప్రకారం పొగాకు సాగు చేసినప్పటికీ అనేక నిబంధనల సాకుతో రైతులనుసాగు సమయంలో తీవ్ర ఇబ్బందులు గురిచేసి,పంట చేతికి అందిన సమయంలో కొనుగోలుచేసే విషయంలో రాజకీయరంగు పులుముతూ రైతులను మనోవేదనకు గురిచేస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా వారుమాట్లాడుతూ,పంటచేతికంది నెలరోజులు గడుస్తున్నప్పటికీ ఇంటికి చేర్చుకున్న పొగాకుబేళ్లను కొనుగోలు చేయకుండా సదర్ కంపెనీ తాత్సారం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు.వి.ఆర్. పురం,కూనవరం,ఎటపాక, మండలాలకు చెందిన పొగాకు రైతులును నిలువునా ముంచేసిందని విమర్శించారు. రైతులతో రాజకీయంచేస్తే సహించేదిలేదని,మండల తెలుగుదేశం పార్టీ హెచ్చరిక చేశారు.ఈ విషయమై ప్రభుత్వం దృష్టికితీసుకువెళ్లి జి.పి.ఐ,కంపెనీ పై చర్యలు తీసుకునేవిధంగా కోరుతామని హెచ్చరించారు.జి.పి.ఐ,కంపెనీ వ్యవహారంపై మండలతెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.రైతుల పక్షాన ఎప్పుడు మండలతెలుగుదేశం పార్టీ ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈసమావేశంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంపచోడవరంలో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

### ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపు
### ఎటపాకలో ముఖ్య కార్యకర్తల సమావేశం




**ఎటపాక, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**రంపచోడవరంలో ఈనెల 26న (ఆదివారం) నిర్వహించనున్న ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని ఆదివాసీ ఉద్యోగులు, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఎటపాకలో ఉమ్మడి అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు కాకరాజు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఆర్గనైజర్ మడివి నెహ్రూ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో విస్తరించిన తమ ఫెడరేషన్ 2021లో ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టి అనతి కాలంలోనే శ్రీకాకుళం నుంచి చింతూరు వరకు క్రియాశీలక జాతీయ ఆదివాసీ ఉద్యోగ సంఘంగా ఎదిగిందని తెలిపారు. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం సాధన కోసం సాగుతున్న ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీలో తమ సంఘం కీలక భాగస్వామిగా నిరంతరం పోరాడుతోందని గుర్తు చేశారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన నూతన పోలవరం జిల్లాలో తొలిసారిగా రాష్ట్ర విస్తృత సమావేశం నిర్వహించడం గర్వకారణమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నూతన పోలవరం జిల్లా కమిటీ ఏర్పాటు, రాష్ట్రవ్యాప్త వార్షిక కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన, ఆదివాసీ ఉద్యోగుల సమస్యలపై సమగ్ర చర్చ వంటి కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ చారిత్రాత్మక భేటీకి సంఘ సభ్యులతో పాటు ఆదివాసీ కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారం దారయ్య, జిల్లా మహిళా కార్యదర్శి కంగాల కృష్ణవేణి, తాటి శ్యామల, కాక లక్ష్మీ, కుర్సం శ్రీను, సోడె ఇందు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, పిల్లల రక్షణ కొరకే శక్తి యాప్

- రొట్ట వలస గవర్నమెంట్ హై స్కూల్ లో అవేర్నెస్



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** మహిళలు పిల్లల రక్షణ కొరకే శక్తి యాప్ రూపొందించడం జరిగిందని ఆమదాలవలస సర్కిల్ ఇంచార్జ్ తమ్మినేని అమ్మాజీ, వుమెన్ పిసి ధనలక్ష్మి అన్నారు. సరుబుజ్జిలి మండలం రొట్టవలస గవర్నమెంట్ హై స్కూల్ నందు సుమారు 220 మంది విద్యార్థులకు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం గురించి, మహిళలకు పిల్లలకు ఏవిధంగా ఈ యాప్ ఉపయోగ పడుతుంది అనే విషయాన్ని తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ ప్రోగ్రాం ముఖ్యంగా బాల బాలికలు వారి యొక్క స్వీయ రక్షణ నిమిత్తము, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు వారికి సహాయంగా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ గూర్చి, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ల గురించి వివరించారు.వీటితోపాటు నేషనల్ హైవే, రూరల్ రోడ్లపై ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించాలని, విధిగా లైసెన్స్ తీసుకోవాలని, మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరం అని, మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరం అని తెలిపారు. నేషనల్ హైవే హెల్ప్ లైన్ నెంబర్ 1073, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్,100, 112 , 1091,, నెంబర్లు యొక్క వినియోగం గూర్చి, మహిళలు వేధింపులు గృహహింస రక్షణ కొరకు181, సైబర్ మోసానికి గురైనట్లయితే 1930 నెంబర్ వాడకం, మాదకద్రవ్యాలు సరఫరా వినియోగం నిర్మూలన కోసం 1972 (యాంటీ డ్రగ్స్) 1098 బాల్య వివాహాలు ,బాల కార్మికుల నిర్మూలన కొరకు, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ 2 సిబ్బంది రొట్టవలస స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## గడచిన రెండేళ్ళలో రూ.14.78 కోట్లతో అభివృద్ధి... ఎమ్మెల్యే వసంత...!!



**జి.కొండూరు :( ఏప్రిల్ 23,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తునట్లు, మైలవరం మండలంలో కూటమి ప్రభుత్వ హయాంలో గడచిన రెండేళ్లలో పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో రూ.14.78 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలోని బాలయోగి నగర్ లో రూ.30 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, రూ.10 లక్షల డి.ఎం.ఎఫ్ నిధులతో నిర్మించిన సిమెంట్ రహదారులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం మండల పరిధిలో గడిచిన రెండేళ్ళలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి తెలిపారు. 10 విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణానికి రూ.3.60 కోట్ల ఆర్థికసంఘం నిధులు మంజూరు చేశామన్నారు. 53 సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులు రూ.7.58 కోట్లు మంజూరు చేశామన్నారు. రూ.1.10 కోట్ల డి.ఎం.ఎఫ్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూరు చేశామన్నారు.ముఖ్యంగా మైలవరంలో చిన్న హరిజనవాడ, దేవుని చెర్వు, బాలయోగి నగర్ లలో నూరుశాతం సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు.ఇచ్చిన మాట ప్రకారం బాలయోగి నగర్లో పూర్తిస్థాయిలో సిమెంట్ రహదారులను నిర్మించినట్లు వెల్లడించారు. ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వ పాలనలో పల్లెలు ప్రగతి బాట పడుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నిధుల సౌలభ్యత, సమస్యల తీవ్రతను బట్టి అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కి, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి, మంత్రులు నారా లోకేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రావుస్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

### విద్యార్థులను ఘనంగా సన్మానించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్






**నంద్యాల ఏప్రిల్ =23 ప్రజాజ్యోతి** నంద్యాల స్థానిక రావుస్ జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫేజ్-2 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, అత్యుత్తమ పర్సంటేజ్ సాధించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను నంద్యాల మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రత్యేకంగా అభినందించి, వారిని ఘనంగా సన్మానించారు. మంత్రి ఫరూక్ గారి చేతుల మీదుగా సన్మానం పొందిన విద్యార్థులు హర్షిత్ (95.4075), ఇష్రత్ సుల్తానా (95.2315), పృథ్వీ రాజ్ (93.9114), రాకేష్ (92.9856) మంజునాథ్ (91.3018), ఒమర్ సాకిబ్ (91.1917), హేమంత్ (90.5754), సుధాకర్ (90.4809) లను మంత్రి ఫరూక్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ వంటి కఠినమైన పరీక్షల్లో నంద్యాల విద్యార్థులు ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణం అన్నారు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు . నంద్యాల ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను మరియు అత్యాధునిక వసతులను స్థానికంగానే అందిస్తున్న రావుస్ జూనియర్ కళాశాల యాజమాన్యాన్ని ఏఎంవి అప్పారావు మౌని చంద్ర లను ప్రత్యేకంగా అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ తరగతులు, ఏసీ వసతులతో నూతన భవనాన్ని నిర్మించడం శుభపరిణామం అని అన్నారు. ఇలాంటి విద్యా సంస్థల వల్ల మన ప్రాంత విద్యార్థులు ఇతర నగరాలకు వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే జాతీయ స్థాయి ర్యాంకులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా రావుస్ జూనియర్ కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు మాట్లాడుతూ తమ విద్యార్థుల ప్రతిభను గుర్తించి సన్మానించిన మంత్రి ఫరూక్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఈ విద్యా సంవత్సరం నుండి పద్మావతి నగర్ నందు అన్ని అత్యాధునిక సదుపాయాలతో కూడిన నూతన భవనాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో పూర్తిగా ఏసీ క్లాస్ రూమ్‌లు, డిజిటల్ క్లాస్ రూమ్స్ మరియు అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ ల్యాబ్స్, విశాలమైన గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తున్నట్లు తెలిపారు.రావుస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ మౌని చంద్ర మాట్లాడుతూ నంద్యాల మరియు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్య కోసం దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకూడదన్నదే మా లక్ష్యం అని అందుకే జాతీయ స్థాయి అధ్యాపక బృందంతో అన్ని పోటీ పరీక్షలకు ఇక్కడే శిక్షణ ఇస్తున్నాం అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మా కళాశాలను సందర్శించి, రెండు మూడు రోజులు తరగతులు విని సంతృప్తి చెందిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జంక్ ఫుడ్ వద్దు... ఇంటి ఫుడ్ ముద్దు





**కూనవరం పీహెచ్‌సీలో వెల్ బేబీ షో**

**పోషణ్ పక్వాడ అవగాహన కార్యక్రమం**

**కూనవరం, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**పిల్లల ఆరోగ్యానికి జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి ఇంటి ఆహారాన్ని అలవాటు చేసుకోవాలని ఐసిడిఎస్ అధికారులు సూచించారు. పోలవరం జిల్లా కూనవరం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఎనిమిదవ పోషణ్ పక్వాడ కార్యక్రమం ఐసిడిఎస్ కూనవరం ప్రాజెక్టు అధికారి వి. మల్లిక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన ఆమె చిన్నారుల ఆరోగ్య వికాసానికి సమతుల్య పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. జంక్ ఫుడ్, మొబైల్ ఫోన్ల వినియోగం పిల్లల నుంచి దూరం చేసి ఆటవస్తువులు, శారీరక చలనం పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారుల కోసం వెల్ బేబీ షో నిర్వహించారు. అలాగే అంగన్‌వాడీ కార్యకర్తలు స్వీయ నామినేషన్ సర్వే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణలత సూపర్ వైజర్లు ఏ. నయోమిరాణి, జి. పద్మావతి, వనజాక్షి, వైద్యురాలు డాక్టర్ శ్రీలత, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, ప్రథమ్ కోఆర్డినేటర్ కె. పవన్ కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆపదలో నేనున్నా- ఎచ్చు రవి

**పి4 లో మరో కుటుంబాన్ని దత్తత**

**పైడిగూడెం గ్రామంలో వికలాంగుడికి నిత్యావసర సరుకులు పంపిణీ**

**మానవత్వం చాటుకున్న రవి**



**కూనవరం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి కూనవరం :** ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి4 విభాగంలో మండలానికి చెందిన ముఖ్య కార్యకర్త, కూనవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎచ్ రవి తన మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. ఇప్పటికే మండలంలో 5 కుటుంబాలను దత్తతు తీసుకుని ప్రభుత్వం నుండి ప్రశంస పత్రాన్ని పొందాడు. అదేవిధంగా గురువారం నాడు పైడిగూడెం గ్రామానికి చెందిన బతుల కొమరయ్య నేనున్నా అంటూ, తన కుటుంబాన్ని దత్తతు తీసుకున్నాడు. కొమురయ్యకు ప్రమాదంలో కాలు కోల్పోవడంతో ఇంటికి పరిమితం అయ్యాడు. విషయం తెలుసుకున్న రవి ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు 30 కేజీల బియ్యం 1000 అందజేశాడు. బత్తుల కొమరయ్య కుటుంబానికి ఏ అవసరం వచ్చినా నేను ఉన్నాను అని, తన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. రవి దాతృత్వంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ రవిని ప్రశంసించారు.

## నీటితొట్టి ఏకాన్సెప్ట్ తో కట్టారు!..

**నీటితొట్టిలో నీళ్లులేనిపరిస్థితి!..**

**నీళ్లులేక నిరుపయోగంగా మారిన స్థితి..!**

**నీళ్లులేకుండా నీటితొట్టి ఎందుకు కట్టినట్లో?..**

**కాంట్రాక్టర్లు కోసమా?..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్23(ప్రజాజ్యోతి ప్రతినిధి)** పశువుల త్రాగునీరు కోసం నిర్మితమైన నీటితొట్టి నీరులేక నిరుపయోగంగా మారిన దుస్థితి. అసలునీట ి తొట్టి ఎందుకు కట్టారు? పశువుల కోసమే కథా?మరి నీరుఎప్పుడు తొట్టిలో నింపుతారు.జూన్,జులై లోనా?ఇంతకీ ఎక్కడ అనుకుంటున్నారా? వరరామచంద్రాపురం, మండలంలోని అడవి వెంకన్నగూడెం, గ్రామంలో నిర్మించారు. అధికారులు నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం. లక్షలరూపాయల వ్యయంతో ఖర్చుచేసి నిర్మిస్తే సరిపోవుతుందా? అధికారులు స్పందించాలి.పశువులకు త్రాగునీరు సౌకర్యం కల్పించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

## మాజీ సీఎం జగన్ కలిసిన చెన్నూర్ ఎంపీపీ:



**ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 23** పులివెందుల క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ చెన్నూరు మండల పరిషత్ అధ్యక్షులు చిర్ల .సురేష్ యాదవ్ కలిసి తన కుమార్తె చీర్ల నాగలికిత వివాహానికి రావలసిందిగా శుభలేఖన అందించారు. తన కుమార్తె వివాహముకు రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, రాత్రికి పెళ్లి పత్రిక అందజేశారు

## విద్యార్థులు లక్ష్యం తో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**గుంతకల్లు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** వజ్రకరూరు మండలం గంజికుంట గ్రామంలో ఉన్నటువంటి శ్రీ సాహితి విజ్ఞాన్ పాఠశాల లో పదవ వార్షికోత్సవం పాఠశాల కరస్పాండెంట్ యు.వేణు గోపాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వజ్రకరూరు మండల విద్యాశాఖాధికారి తిమ్మప్ప మరియు గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న మరియు గంజికుంట మాజీ సర్పంచ్ విజేయేంద్ర రెడ్డి, చాబాల మాజీ సర్పంచ్ జగదీష్ హాజరయ్యారు. విద్యాశాఖాధికారి తిమ్మప్ప మాట్లాడుతూ ఒత్తిడి కి లోను కాకుండా ప్రణాళిక బద్ధంగా చదువుకొని మంచి మార్కు లతో ఉత్తీర్ణత సాధించి మీ తల్లి తండ్రులు కు మరియు మీ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి జయన్న ప్రసంగిస్తూ ప్రపంచా న్ని శాసించే ఆయుధం చదు వు కు మాత్రమే ఉంటుంది. విద్యే మనిషిని భగవంతుణ్ణి భాగ్యవంతుణ్ణి మహానుభా వుడు చేస్తుంది.ఈ పోటీ ప్రపంచంలో రాణించడానికి పాఠ్య పుస్తక జ్ఞానం తో పాటు కొత్త ఆలోచనలతో కొత్త నైపుణ్యాల తో ముందుకు రావాలని సూచించారు.తల్లి తండ్రులు కూడా పిల్లలకు చిన్నప్పటి నుంచి మంచి సంస్కారం నేర్పిస్తూ గురువు లను పెద్దలను గౌరవించడం, ఓర్పు నేర్పు సహనం సంయ మనం దేశభక్తి దైవభక్తి గురుభక్తి ఇలాంటి వి మన ఇంటి నుంచి మొదలవ్వాలి తెలిపారు.పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రకాష్, ప్రధానోపాధ్యా యుడు జాకీర్ హుస్సేన్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు కంబదూరు మండలంలోని 12 గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు

**ఎంపీడీవో సూర్యనారాయణ..**




**కంబదూరు , ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండల పరిధిలోని 12 గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నేడు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కంబదూరు ఎంపీడీవో సూర్యనారాయణ, ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయి పరిపాలన మెరుగుపరచాలని ఉద్దేశంతో జాతీయ పంచాయతి రాజ్ దినోత్సవం సందర్భంగా ఈ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున సంబంధిత అధికారులు ఆయా గ్రామ పంచాయతీ కి వెళ్లి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతంలో సమస్యలను సున్నితంగా పరిష్కరించే దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. కనుక వివిధ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## పిల్లలు, మహిళల్లో పోషకాహార స్థితిని మెరుగుపరచడమే పోషణ పక్వాడ కార్యక్రమం

**-సూపర్‌వైజర్ కళావతి**




**దువ్వూరు, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి )** మండలం పరిధిలోని కానగూడూరు సెక్టార్ పరిధిలో 8వ రాష్ట్ర స్థాయి పోషణ్ పక్వాడ కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి పాల్గొని జంక్ ఫుడ్ వినియోగం, మితిమీరిన ఉప్పు, నూనె వాడకం వల్ల కలిగే ఆరోగ్య నష్టాలపై గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గర్భవతులు, బాలింతలకు అవగాహన కల్పించారు. "ప్రతి బిడ్డకు 0 నుండి 2 సంవత్సరాల లోపు 1000 రోజుల సంరక్షణ అత్యంత కీలకం. ఈ దశలోనే 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుంది" అని సూపర్‌వైజర్ కళావతి వివరించారు. చిన్న పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని తల్లులకు సూచించారు. పౌష్టికాహార ప్రాముఖ్యత, పోషకాహార లోపం వల్ల పిల్లల ఎదుగుదలపై కలిగే దుష్ప్రభావాలు, ఊబకాయం, మధుమేహం, ఏకాగ్రత లోపం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసి అందుబాటులో చౌకగా దొరికే పోషకాహార పదార్థాల గురించి వివరించారు.పిల్లలు, మహిళల్లో పోషకాహార స్థితిని మెరుగుపరచడమే పోషణ్ పక్వాడ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్= 2 కి వెళ్లే రహదారిలో నీరు లీకేజీ



**బనగానపల్లె (సంజామల) ప్రజాజ్యోతి ఎప్రిల్ = 23** సంజామల మండలం ఆకుమల్ల గ్రామంలో నీరు పైపులైన్ లీకేజీ వల్ల రహదారిలో నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వపోతున్నారు గ్రామంలోని అంగన్వాడి సెంటర్ 2కి వెళ్లే రహదారిలో నీరు లీకేజీ కారణంగా రోడ్లు మొత్తం పాచిపట్టిందని పిల్లలు బడికి వెళ్లే క్రమంలో కింద పడి గాయాలు అవుతుంన్నాయని పిల్లల తల్లిదండ్రుల తెలిపారు అధికారులు స్పందించి నీటి పైపుకు మరమ్మతులు చేసి రహదారిని బాగుచెయాలని గ్రామ ప్రజలు కోరు తుంన్నారు

## గుంతకల్లు ప్రజలు నిరభ్యంతరముగా మున్సిపల్ నీరు త్రాగవచ్చు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల



**గుంతకల్లు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘం 36 వ వార్డు మొదీనాబాద్ ఏరియా నందు గురువారం అనగా 23.04.2026 న ఉదయం 7: 50 నిమిషాలకు త్రాగు నీటి సరఫరా చేస్తున్న సమయంలో ఆ ఏరియా నందు నివసిస్తూ న్న ప్రజల నుండి త్రాగు నీరు కలర్ మరియు వాసన వస్తున్నదని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకురా వడం జరిగింది. ఈ విషయం పై మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ మరియు అసిస్టెంట్ ఇంజనీర్ హరి క్రిష్ణ పిర్యాదు వచ్చిన వెంటనే 36 వ వార్డుకు వెళ్ళి అక్కడ సరఫరా అవుతున్న త్రాగు నీటి కలర్ ను చూసి మరియు స్వయంగా సరఫరా అవుతు న్న నీటినీ ఏరియా ప్రజల ముందు త్రాగి ఈ నీరు క్లారినె ట్ నీరు, శుద్ధమైనవని అక్కడి అక్కడే రెసిడుయల్ క్లోరిన్ పరీక్షను నిర్వహించి ఈ నీటి నందు ఎటువంటి హానికరమై న బ్యాక్టీరియా, ప్యాతోజెన్స్ లేవని అక్కడి ప్రజలకు నిర్ధార ణ చేసినారు. కావున గుంతకల్లు పురపాలక ప్రజలందరికీ వారు తెలియజేయడమేమనగా పురపాలక సంఘం సరఫరా చేసే త్రాగు నీటి లో ఎటు వంటి హానికరమైన బ్యాక్టీరి యా, ప్యాతోజెన్స్ లేనందున మరియు సరిపడ క్లోరిన్, ఆలమ్ ఉన్నందున పుర ప్రజలు నిరభ్యంతరముగా త్రాగవచ్చని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల ఒక ప్రకటనలో గుంతకల్లు పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి తెలిపారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పై అసత్య ప్రచారాలు చేస్తే సహించబోము

**యూట్యూబ్ ఛానల్ పై గుంతకల్లు డి.ఎస్.పి కి ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు**




**గుంతకల్లు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పై అసత్య ప్రచారాలు చేస్తే సహించబోము అని గుంతకల్లు టిడిపి నాయకులు అన్నారు. ఇటీవల ఏపీ 175 అనే యూట్యూబ్ ఛానల్ లో యూట్యూబ్ నిర్వహకుడు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పైన అసత్య ప్రచారాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులైన టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి), న్యాయవాది ఎన్.హేమాద్రి గుంతకల్లు డిఎస్పి కి ఆ యూట్యూబ్ ఛానల్ పై పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కేవలం 30 రోజుల్లోనే గెలిచి అదేవిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పైన అసత్య ప్రచారాలు చేయడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు అంజి, కేశప్ప, హనుమంతు, పజులు, ఆటో ఖాజా, వై.సుధాకర్, టిడిపి ఇన్చార్జిలు కేవెల్ సీనా, వీరేష్, నక్కన దొడ్డి మురళి, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వైద్యంపై శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన ప్రభుత్వ వైద్యులకు సన్మానం



**గుంతకల్లు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ యాదవ్ డాక్టర్ సల్మాన్ జావేద్ ని ఘనంగా సత్కరించడం జరిగింది. వీరిద్దరూ గతం నుండి గుంతకల్ ఏరియా హాస్పిటల్ నందు విశిష్ట సేవలందిస్తున్నారు. ఈ మధ్యకాలంలో వారు కర్నూల్ లోని స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కెమోథెరపి శిక్షణ కార్యక్రమం లో పాల్గొని అందులో నైపుణ్యతను పొంది రావడం అభినందనీయమన్నారు. క్యాన్సర్ కు ఇకపై మెరుగైన వైద్య సేవలు గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోకి అందుబాటులోకి రావడం హర్షించదగ్గ విషయం అన్నారు.అనంతరం వారిద్దరిని ఘనంగా సత్కరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ సాయిమహిళ డిగ్రీ కళాశాలకు కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్ జనవిజ్ఞాన వేదిక నాయకుల సుధాకర్ లక్ష్మీప్రసాద్ యాదవ్ సోషల్ వర్కర్ జయన్న తదితరులు పాల్గొన్నారు.

# నదీగర్భంకు తూట్లు నిబంధనలకు విరుద్ధంగా డ్రెడ్జిశీగ్ నిర్వహిస్తున్న ర్యాంపు నిర్వాహకులు

. ర్యాంపులలో కానరాని కార్మికులు. సుప్రీం, ఎన్జీటీ ఆదేశాలు బేఖాతరు
. గోదావరి నదీ వాహక ప్రాంతంలో బోర్లు పడక అవస్థలు పడుతున్న ప్రజలు
. అక్రమ తవ్వకాల వలన పర్యావరణం లో మార్పు పట్టించుకోని సంబంధిత అధికారులు





**తాళ్లపూడి, ఏప్రియల్ 23,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో పలు బోట్ మాన్ ఇసుక ర్యాంపులలో ఇసుక అక్రమ తవ్వకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది సుప్రీంకోర్టు, ఎన్జీటీ ఆదేశాలు బేఖాతరు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి మరీ ర్యాంపు నిర్వాహకులు తోడేళ్లలా మారి భారీ డ్రెడ్జిశీగ్ యంత్రాలను ఉపయోగించి గోదావరి నది గర్భాన్ని గుల్ల చేసి రోజుకు కొన్ని వేల టన్నుల ఇసుకను దిగుమతి ,రవాణా చేసి రూ. లక్షల్లో అక్రమార్జులు సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే తాళ్లపూడి మండల పరిధిలో పలు ఇసుక ర్యాంపులు బోట్స్ మాన్ సొసైటీ పేరిట అనుమతులు పొంది ఉండగా ఇక్కడ ఇసుక తవ్వకాలను మనుషులు పడవల ద్వారా తీసుకువచ్చిన ఇసుకను వారే నది ఒడ్డుకు మోసుకు వచ్చి వేయాలి కానీ ఇక్కడ పడవ కార్మికుల ద్వారా కాకుండా దానికి అంతా వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగుతున్నాయి. భారీ డ్రెడ్జిశీగ్ యంత్రాలతో త్రవ్వి తీసుకువచ్చిన ఇసుకను మిషన్ల ద్వారా అన్లోడ్ చేస్తున్నారు. ఇలా యంత్రాలను ఉపయోగించి ఇసుకను తోడేయడం వల్ల నీరు అడుగంటిపోయి గోదావరి నది పరివాహక ప్రాంతాలలో చాలా లోతు వరకు తవ్వితే గాని బోర్లు పడని పరిస్థితి నెలకొందని ఎంతో చల్లదనంతో ఉండవలసిన గోదావరిని ఆనుకొని ఉన్న గ్రామాలు ఇసుక అక్రమార్కులు చేసే పనుల వల్ల పర్యావరణం మార్పుచెంది విభిన్న వాతావరణంతో ఆ ప్రాంతమంతా వేడెక్కి ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని.పర్యావరణానికి మరియు భూగర్భ జలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల వద్ద నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది డ్రెడ్జింగ్ ద్వారా ఇసుక తవ్వకాలు జరిపిస్తున్నారని ఫిర్యాదులు అందగా మైనింగ్ శాఖ జరిపిన దాడులలో 7 డ్రెజ్జర్లను సీజ్ చేసిన ర్యాంపు నిర్వాహకులలో ఏమాత్రం మార్పు రాకపోవడం గమనార్హం ఇప్పటికైనా ఇసుక అక్రమ తవ్వకాలపై అధికారులు దృష్టిసారించి అక్రమార్కులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

## అనంతబాబు దంపతుల బెయిల్ ను తక్షణమే రద్దుచేసి అరెస్ట్ చేయాలని
## ముమ్మిడివరం నియోజకవర్గ వివిధ దళిత సంఘాలు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి

ముమ్మిడివరం ప్రజాజ్యోతి డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం గురువారం సాయంత్రం నాలుగు గంటలకు నియోజకవర్గానికి చెందిన వివిధ దళిత సంఘాలకు చెందిన నాయకులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించారు తన వద్ద పనిచేసే వీధి సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడును అత్యంత పాసవికంగా అనంతబాబు ఆయన సతీమణి వీధి సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి బెయిల్ పై తిరుగుతూ హత్య కేసులోని ప్రత్యక్ష సాక్షులను ప్రలోభ పెట్టి కేసు నుండి తప్పించుకోవడానికి చూస్తున్నారని ప్రలోభ పరచడం ప్రత్యక్ష సాక్షులను ప్రలోభాలకు గురిచేస్తూ కోర్టు నిబంధనలను ఉల్లంఘించారని బెయిల్ పై తిరగడానికి ఎంత మాత్రం వీరికి అర్హత లేదని తక్షణమే అనంత బాబు దంపతులను అరెస్టు చేసి హతుడైన వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయం చేయాలని, గత వైసీపీ పాలనలో వైసిపి గుండాల చేతిలో అసులు బాసిన దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని దళిత సంఘాలు కూటమి ప్రభుత్వానికి



విజ్ఞప్తి చేశాయి ఈ కార్యక్రమంలో చెల్లి అశోక్, పొద్దోకు నారాయణరావు, వెంట్రు సుదీర్, జక్కల ప్రసాద్ బాబు, గొల్లపల్లి గోపి, ములపర్తి బాలకృష్ణ, మిమ్మితి చిరంజీవి,కాశీ లాజర్, నీతిపూడి వంశీ, మెండి కమల,మొల్లి చిన్న నాగరాజు, మట్ట ఉమామహేశ్వరరావు, ముల్లి వెంకటరత్నం, వీరికి మద్దతుగా బీసీఓసి మైనార్టీ సంఘాలకు చెందిన గొల్లపల్లి ధర్మారావు, కట్ట సత్తిబాబు, అర్దాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణ కుమార్,దంగేటి శ్రీనివాసరావు, చిక్కాల అంజిబాబు, యాళ్ల ఉదయ్,నడింపల్లి శ్రీనివాసరాజు, కడలి నాగు, రంకి రెడ్డి రాంబాబు, మొదలగు వారు పాల్గొన్నారు.

# శాటిలైట్ సిటీలో ఆలయాల అభివృద్ధికి కంబాల 10 లక్షలు భారీ విరాళం

**వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల, ఆధ్యాత్మికవేత్త కంబాల**

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 23::**దలి తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, శాటిలైట్ సీ బ్లాక్ వద్ద శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం అంగరంగ, వైభవంగా జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, మహిళలు కంబాల శ్రీనివాసరావు గారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 7 లక్షలు రూపాయలు, అలాగే విగ్నేశ్వర స్వామి ఆలయానికి 3 లక్షలు, మొత్తం 10 లక్షలు రూపాయలు భారీ విరాళాన్ని కంబాల శ్రీనివాసరావు గారు అందించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారి చేతులు మీదగా విరాళం చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు కంబాల శ్రీనివాసరావుగారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతూ శాటిలైట్ సిటీలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం బడుగు, బలహీన వర్గాలు వారు, అలాగే ఎంతో మంది దాతల సహకారంతో నిర్మించడం జరిగిందన్నారు మన ధర్మాన్ని కాపాడుకుంటూ, ఆధ్యాత్మిక వైపు ప్రతి ఒక్కరు అడుగులు వేయాలన్నారు. ఈ ఆలయ నిర్మాణానికి 7 లక్షలు రూపాయలు, మరొక వినాయక ఆలయానికి 3 లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన కంబాల శ్రీనివాసరావు గారికి అభినందించారు. ఆయన చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతోమందికి స్పూర్తిదాయకంగా నిలుస్తున్నాయని కొనియాడారు. కంబాల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ శాటిలైట్ సిటీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి గారు కోరడం జరిగిందన్నారు.



ఆయన ఆదేశాలనుసారం ఆలయాన్ని దర్శించి, ఆలయ అభివృద్ధికి 7 లక్షలు, మరొక విగ్నేశ్వర ఆలయానికి 3 లక్షలు రూపాయలు, మొత్తం 10 లక్షలు భారీ విరాళం ఇవ్వడం జరిగిందన్నారు.. బిఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాం గ్రామంలో బడి పిలుస్తుంది కార్యక్రమం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం మల్కాం గ్రామంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం వాగ్దేవి , పట్నాన రాజారావు ఆధ్వర్యంలో బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి 5 సంవత్సరాల లోపు విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు యూనిఫాం లు ,పుస్తకాలు ,మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దేలా వినూత్న పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాడ శ్రీనివాసరావు, హరిత టీం సభ్యులు వాక ముల్లు వెంకటరమణ , కె అప్పలనాయుడు ,హరి జె ప్రసాద్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసరావు ,అప్పన్న , గవరయ్య , మధుబాబు విద్యార్థులు పాల్గొన్నారు

## కృష్ణాపురం గ్రామంలో స్కూల్ డ్రైవ్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కృష్ణాపురం గ్రామంలో స్కూల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు 5 సంవత్సరాలు దాటిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయడం వలన ఉచిత విద్య, ఉచిత భోజనం ఉచితంగా యూనిఫామ్ అందించడం జరుగుతుందన్నారు.మునుపెన్నడు లేని విధంగా కార్పొరేట్ స్కూల్ కంటే దీటుగా పిల్లల్ని తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబల్ల శ్రీనివాసరావు ,జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు గార బాబురావు,కృష్ణాపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ధరిత్రి దినోత్సవంపె
## _ అవగాహన కార్యక్రమం




**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం మల్కాం గ్రామంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లో హరిత సమగ్ర గ్రమేణాభివృద్ధి సంప్ర పంచ ధరిత్రి దినోత్సవం ద్వారా నూతనంగా నిర్మించిన స్మశానం రోడ్డు కు ఇరుపక్కల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హరిత పర్యావరణ సెక్రటరీ జాడ గురునాయుడు మాట్లాడుతూ సహజమైన ప్రకృతి వనరులను సంరక్షించి ,పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. మొక్కలు పెంచడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి , భూ తాపాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భూమిని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పైన ఉందని , విధిగా మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాడ శ్రీనివాసరావు, టీమ్ సభ్యులు వాకముళ్లు వెంకటరమణ, జాడ హరిప్రసాద్, కెంబూరి. అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన యువకుడి కుటుంబానికి అండ

**మిగిలిన నిధులు అందజేసిన గ్రామస్తులు, ప్రముఖులు**



**ఎటపాక, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** అకాల మరణం చెందిన యువకుడు తోటకూరి భార్గవ్ (34) కుటుంబానికి గ్రామస్థులు, స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు. వైద్య చికిత్స కోసం సేకరించిన నిధుల్లో మిగిలిన మొత్తాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన భార్గవ్ ఈ నెల 2వ తేదీన జరిగిన కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతరం మృతి చెందిన విషయం తెలిసిందే. అతని ప్రాణాలను కాపాడేందుకు గ్రామస్థులు, స్నేహితులు, దాతలు పెద్ద ఎత్తున స్పందించి ఆర్థిక సహాయాన్ని సేకరించారు. మొత్తం రూ. 1,77,700 నిధులు సేకరించగా, అందులో రూ. 1,29,700 వైద్య ఖర్చులకు వినియోగించారు. మిగిలిన రూ. 48,000 నగదును గ్రామ పెద్దల సమక్షంలో భార్గవ్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్, ఎటపాక టీడీపీ నాయకులు ముప్వా శ్రీనివాస్, పురుషోత్తపట్నం టీడీపీ అధ్యక్షులు గార్లపాటి శ్రీనివాస్, కొండవీటి అశోక్ కుమార్, నూతలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ కుమారుడిని కాపాడుకునేందుకు శాయశక్తులా కృషి చేసి ఆర్థికంగా అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ భార్గవ్ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో గ్రామమంతా ఏకతాటిపైకి వచ్చి సహకరించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, ఇది ఇతర గ్రామాలకు ఆదర్శప్రాయమని కొనియాడారు.

# మదనపల్లిలో పోలీసుల 'మెగా కార్డన్ అండ్ సెర్చ్'నిఘా నీడలో కాలనీలు

### చంద్ర కాలనీ, వాల్మీకి నగర్ లక్ష్మీనగర్, మంజునాథ కాలనీల్లో 125 మంది సిబ్బందితో ఆకస్మిక తనిఖీలురంగంలోకి 'ఈగల్ టీమ్'.. డ్రోన్ కెమెరాలతో డేగ కన్ను

### సరైన పత్రాలు లేని 13 వాహనాలు సీజ్ పాత నేరస్తుల ఇళ్లలో సోదాలు





**మదనపల్లి, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా నేడు తెల్లవారుజామున మదనపల్లి పట్టణంలో భారీ 'కార్డన్ అండ్ సెర్చ్'ఆపరేషన్ నిర్వహించారు. మదనపల్లి టూ–టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్ర కాలనీ వాల్మీకి నగర్, లక్ష్మీనగర్, మంజునాథ కాలనీలలో పోలీసు యంత్రాంగం ఒక్కసారిగా తనిఖీలు చేపట్టింది.

**11 బృందాలు125 మంది సిబ్బంది**

మదనపల్లి డిఎస్పీ శ్రీమతి బి. పావని గారి పర్యవేక్షణలో జరిగిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 11 ప్రత్యేక బృందాలు పాల్గొన్నాయి. తెల్లవారుజామున 4:00 గంటల నుంచి ఉదయం 7:30 గంటల వరకు కొనసాగిన ఈ సోదాల్లో మొత్తం 125 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాల సహాయంతో కాలనీల గల్లీగల్లీని డేగ కన్నుతో పర్యవేక్షించారు.

**తనిఖీల్లో వెల్లడైన వివరాలు**

ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు సుమారు 300 ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దాదాపు 100 మంది స్థానికులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలపై ఆరా తీశారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేని 10 మోటార్ సైకిళ్లు, 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.

**నేరస్తులపై ప్రత్యేక నిఘా**

ముఖ్యంగా మాదక ద్రవ్యాల కేసుల్లో పాత నిందితులైన నలుగురిని, డ్రగ్స్ వినియోగదారులని అనుమానిస్తున్న మరో ఆరుగురి ఇళ్లను పోలీసులు ప్రత్యేకంగా తనిఖీ చేశారు. అలాగే ఒక రౌడీ షీటర్‌పై నిఘా పెట్టి వారి ప్రస్తుత కార్యకలాపాలను పరిశీలించారు.ప్రజల భద్రతే మా బాధ్యత – డిఎస్పీనేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాల నిరోధమే ధ్యేయంగా జిల్లావ్యాప్తంగా ఇలాంటి ఆపరేషన్లు కొనసాగుతాయని, కాలనీల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి కాలనీలను సురక్షితంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని మదనపల్లి డిఎస్పీ శ్రీమతి బి. పావని గారు కోరారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి టూ–టౌన్ సీఐ ఎస్. మహమ్మద్ రఫీ, తాలూకా సీఐ కె. కళా వెంకటరమణ, రూరల్ సీఐ ఎం. రవి నాయక్, వివిధ స్టేషన్ల ఎస్సైలు మదనపల్లి టూ–టౌన్ ఎస్ఐలు, నాగేశ్వరరావు, రామాంజనేయులు, మరియు రామకృష్ణ నిమ్మనపల్లి, మధు రామచంద్రుడు ముదివేడు, చంద్రమోహన్ తాలూకా, చిన్న రెడ్డెప్ప చౌడేపల్లి, విష్ణునారాయణ సదుం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీషు భాష దినోత్సవం నిర్వహణ




**రాయచోటి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** ప్రఖ్యాత ఆంగ్ల కవి విలియం షేక్స్పియర్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు ఇంగ్లీషు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల లో ఆంగ్ల భాషపై ఆసక్తి పెంపొందించడానికి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి బాలాజీ మాట్లాడుతూ, ఆంగ్ల భాష ప్రపంచవ్యాప్తంగా కమ్యూనికేషన్ కు ప్రధాన సాధనమని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలంటే ఆంగ్లంపై పట్టు అవసరమని తెలిపారు. షేక్స్పియర్ రచనలు ప్రపంచ సాహిత్యంలో అమూల్యమైనవని ఆయన రచనల ద్వారా మనిషి భావోద్వేగాలు, జీవిత విలువలు స్పష్టంగా అర్థమవుతాయని వివరించారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ, ఇంగ్లీషు దినోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థులలో భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని, మాట్లాడటం, రాయడం, వినడం వంటి నైపుణ్యాల ను పెంపొందించుకోవాలని సూచించారు.సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర మాట్లాడుతూ, షేక్స్పియర్ సాహిత్యం విద్యార్థులకు సృజనాత్మకతను, ఆలోచనా శక్తిని పెంచుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంగ్లీషు ప్రసంగాలు, కవితా పఠనం, నాటికలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. సుబాహన్, మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె. ఇంతియాజ్, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నరేష్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి మరియు పాలిటెక్నిక్ ఇంచార్జ్ వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి యం సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ముగిసిన రెండోవ బ్యాచ్ జనగణన శిక్షణ కార్యక్రమం




**దువ్వూరు, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి )** మే ఒకటి 2026 లో ప్రారంభమగు ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన లో డేటా సేకరణకు సంబంధించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను దువ్వూరు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ తహసీల్దార్ మరియు సెన్సెస్ ఛార్జ్ ఆఫీసర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మొదటి బ్యాచ్ ఏప్రిల్ 21 నుండి ఏప్రిల్ 23 వరకు నిర్వహించిన సూపర్వైజర్లు మరియు ఎన్యూమరేటర్లు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసిందని తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఎన్యుమరేటర్ సమర్థవంతంగానూ మరియు ఖచ్చితత్వంతోను ఇచ్చిన సమయంలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణనను (ఫేజ్1) పూర్తి చేయవలెనని కోరారు. మే నెల ఒకటో తేదీ నుండి మే నెల 30వ తేదీ వరకు జరిగే ఈ ఫేజ్ లో ప్రజలు కూడా ఎన్యుమరేటర్లకు ?1948 జనగణన చట్టం ప్రకారం మరియు ?మార్చి 12న కేంద్రం ఇచ్చిన సర్క్యులర్ మేరకు జనగణనకు వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలని సూచించారు మరియు ?నిబంధనల ప్రకారం జనగణన సిబ్బందికి ప్రశ్నలు అడిగే అధికారం ఉందని వెల్లడించారు. ?జనగణన కోసం వచ్చే సిబ్బందిని ?ఇళ్లకు మార్కింగ్ చేసేందుకు, నంబర్లు వేసేందుకు అనుమతించాలని సూచించారు. అలాగే ఈనెల అనగా ఏప్రిల్ 16 నుండి 30 వరకు నిర్వహించే స్వీయ గణనకు ఇంకా వారం సమయం ఉన్నందున ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ కూడా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు,ఫీల్డ్ ట్రైనర్లురమేష్ బాబు మరియు సుబ్బారెడ్డి ఏఎస్ఓ గురువీర కుమార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, మండల సర్వేయర్ మదన్ మోహన్,సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ ఈఇ.ఎంఠి అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్



**గుంతకల్లు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** కసాపురం గ్రామం నందు గల శ్రీ హనుమాన్ ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు గురువారం గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్ గణంగా జరిగినది. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఈఓ మస్తాన్ రావు మరియు కరెస్పాండంట్ డి.రామాంజనేయులు,వీఆర్వో లావణ్య, హెచ్ ఎం సాయి వాణి మరియు టీచర్లు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఎంఈఓ విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. ఎంఈఓ మాట్లాడుతూ తల్లిదండ్రు ఈ ఎండకాలంలో పిల్లలను జాగ్రత్తగా చూసుకో వాలని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కరెస్పాం డంట్ రామాంజనేయులు మాట్లాడుతూ తక్కువ ఫీజుల తో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, విద్యార్ధి తల్లిదండ్రులు తెలియజే సియున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.

సర్టిఫికెట్లు పంపిణీ చేసిన స్కూల్ ఇన్చార్జ్ రాధిక.



**ముత్తుకూరు ,ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) మండల** కేంద్రంలోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్కూల్ ఇన్చార్జ్ కోట రాధిక, కరస్పాండెంట్ కోట సుధీర్ బాబు, ప్రిన్సిపల్ మస్తానయ్య లు సంయుక్తంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను పర్యవేక్షణ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విచ్చేశారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి వచ్చిన వారికి మౌలిక సదుపాయాలు కల్పించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు వివిధ వేషధారణతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో విద్యార్థులకు సర్టిఫికెట్లను స్కూల్ యాజమాన్యం అందజేసింది. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు కల్పించే కోర్సులపై ప్రిన్సిపాల్ మాట్లాడారు. ఉన్నతమైన విద్యా ప్రమాణాల లక్ష్యంగా బిబిసి కోర్స్ తో పాటు పలు రకాలు ప్రవేశపెడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాకినాడ జిల్లా

ప్రత్తిపాడు నియోజకవర్గం

ప్రజా జ్యోతి రిపోర్టర్,:బి ఎస్ వి ప్రసాద్

**తాడువాయి గ్రామంలో మురళిరాజు గారు పర్యటన**



శ్రీ రామాలయ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మురళిరాజు ప్రత్తిపాడు మండలం తాడువాయి గ్రామంలో శ్రీ సీతారాములు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు శ్రీ రామాలయ విగ్రహల,శిఖరకలశ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సీతారాములు వారి దర్శనం చేసుకొని ఆలయ కమిటీ సభ్యులకు అన్నదానానికి 10,000 రూపాయలు విరాళం అందజేసిన లినరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ౘ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ౘ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బౌవురువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ ,వైస్ సర్పంచ్ గెడ్డం వెంకట్ రమణ ,పెద్దమల్లాపురం మాజీ సర్పంచ్ పసగొడుగులు నాగేశ్వరరావు ,గౌరంపేట సర్పంచ్ రామ్మిశెట్టి ఏసుబాబు ,గెడ్డం చిట్టిబాబు ,వైస్సార్సీపీ నాయకులు గోనగల అజయ్ ,ఏటంశెట్టి కొండబాబు ,సింగంపల్లి సత్యనారాయణ ,ఆలయ కమిటీ సభ్యులు, తాడువాయి గ్రామ ప్రజలు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కన్వీనర్ హనుమంతరాయుడు




**కంబదూరు ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి) న్యూస్** కంబదూరు మండల పరిధిలోని కే ఐ పార్సపల్లి గ్రామానికి చెందిన తిమ్మప్ప శివమ్మ దంపతుల కుమార్తె పెల్లి కి హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని దీవించి నిండు మనసుతో కలకాలం జీవించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ హనుమంత రాయుడు, తో పాటు ఈ శుభకార్యనికి గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు తిప్పేస్వామి నాయక్, కటిక శివప్రసాద్, రొట్టె మల్లేష్, వికలాంగుల విభాగం అధ్యక్షుడు పాత లింగ, రాఘవేంద్ర, తెదేపా నాయకులు చెర్లోపల్లి గోవిందు, ఆశీర్వదించారు.

## బీసీ గళంను జయప్రదం చేయండి

: వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి.




**గుంతకల్లు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం ఎన్నికలలో బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు ఆయన క్యాంప్ కార్యాలయంలో వైస్సార్సీపీ బీసీ సెల్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు పెద్దినేని రంగనాయకులు అధ్యక్షతన బీసీలకు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు కోసం బీసీ గళం పేరుతో ఈనెల 26 వ తేదీన అనంతపురం లలితా కళపరిషత్ లో జరిగే బీసీ గళం సమావేశానికి సంబం ధించిన పోస్టర్లను విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిధి గా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి హాజరై బీసీ గళం పోస్టర్లు విడుదల చేసి ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుళ్ల పుల్లయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం.ఏ.నవీన్ కుమార్, అనంతపురం జిల్లా అధ్యక్షులు కే.దేవేంద్ర, పట్టణ అధ్యక్షులు బి.కే. రంగ, మండల అధ్యక్షులు నెలగొండ అశోక్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఆర్.ఖలీల్, ఉపాధ్యక్షులు బోయ తిమ్మప్ప, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్.వి.ఆర్. మోహన్,రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు బాబు రావు యాదవ్, పంచాయతీ రాజ్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు కసాపురం తిక్కస్వామి, యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసీత్, మాజీ కౌన్సిలర్లు కురువ లింగన్న, ఏనుముల పండు, వార్డ్ ఇంచార్జు వెంకటేష్, దర్గా నాయుడు, వైయస్సార్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్, నాయకులు మనోహర్, ప్రభా,గుర్రాల హనుమేష్ బీసీ సెల్ నాయకులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవో 129 కార్మికుల సమస్యలపై చీఫ్ ఇంజనీర్‌తో చర్చ -- ఏరియల్స్, ఇళ్లు, ఇన్సెంటివ్‌లపై హామీ



**మోతుగూడెం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** జీవో నెంబర్ 167 నుంచి జీవో 129లో చేరిన పదిమంది కార్మికులకు రావలసిన 9 నెలల ఏరియల్స్‌లో కేవలం 3 నెలల మాత్రమే చెల్లించడంపై చీఫ్ ఇంజనీర్ గారిని కలిసి సమస్యను వివరించారు. సంబంధిత జీవోను చూపించి పూర్తి వివరాలు తెలియజేయగా, ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని చీఫ్ ఇంజనీర్ హామీ ఇచ్చారు.అదేవిధంగా జీవో 129 కార్మికులకు రావలసిన ఏరియల్స్‌ను క్రమం తప్పకుండా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరగా, దీనిపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికులకు కొంత మందికి ఇళ్లు మంజూరు చేసినప్పటికీ, ఇంకా అప్లికేషన్ చేసిన పలువురు ఉన్నారని, వారికి కూడా ఇళ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.స్కిల్, సెమిస్కిల్ వర్గీకరణపై అడిగిన ప్రశ్నకు, ఈ అంశంపై పై అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని చీఫ్ ఇంజనీర్ తెలిపారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ గురించి అడిగినప్పుడు, ఇది పాలసీకి సంబంధించిన అంశమని, తమ పరిధిలో లేదని చెప్పినా, మీ రెఫరెన్స్‌ను పై అధికారులకు పంపిస్తామని చెప్పారు.అలాగే 10 సంవత్సరాలు, 20 సంవత్సరాలు పూర్తి చేసిన కార్మికులకు ఇన్సెంటివ్‌లు ఇవ్వాలని కోరగా, దీనిని కూడా పరిశీలిస్తామని చీఫ్ ఇంజనీర్ హామీ ఇచ్చారు.మొత్తంగా కార్మికుల సమస్యలపై చర్చ జరగడం, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం పట్ల కార్మికుల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది.

## స్వయంగా గణన పూర్తి చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దేశ అభివృద్ధికి పునాది అయిన ఖచ్చితమైన గణాంకాల సేకరణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు. జనగణన ప్రక్రియలో భాగంగా గురువారం తన నివాసంలో స్వయం గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్) విధానాన్ని స్వయంగా పూర్తి చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా తన కుటుంబ వివరాలు, గృహ సంబంధిత సమాచారాన్ని ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసిన ఎమ్మెల్యే, జనగణనను ప్రజలు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని, అదే సమయంలో నియోజకవర్గ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయడంలో ఈ వివరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సరైన సమాచారం అందించి అధికారులకు సహకరిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. జనగణనలో భాగస్వామ్యం కావడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.స్వయం గణన ప్రక్రియను ప్రజల్లో విస్తృతంగా ప్రోత్సహించేందుకు ప్రజాప్రతినిధులు ముందుండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు సులభంగా పాల్గొనేలా ప్రభుత్వం కల్పించిన ఆన్‌లైన్ విధానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ గ్లోరియ, బాపట్ల తహసీల్దార్ సలీమా, మరియు గణాంక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. స్వయంగా గణన పూర్తి చేసినందుకు ఎమ్మెల్యేకు అధికారులు అభినందనలు తెలిపారు.

## ఆదర్శ విద్యార్థుల కు ఒకేషనల్ టూల్ కిట్స్, టీ షర్ట్స్ సరఫరా.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** స్థానిక పాతపట్నం పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల కళాశాల లో ఈరోజు ఒకేషనల్ టీచర్స్ వై.నరేష్ కుమార్ ఐటీ డ ఐటీ ఈ ఎస్ మరియు, నల్ల. రాంప్రసాద్ఆటోమోటివ్, ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ రత్నకుమారి వైస్ ప్రిన్సిపల్ ప్రసాదరావు ఇతర ఉపాధ్యాయులు, దసరా సెలవుల్లో మరియు వేసవి సెలవులు ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్న ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి ఒకేషనల్ విద్యార్థులకు టూల్ కిట్స్ మరియు టీ షర్ట్స్ ను పంపిణీ చేశారు ప్రిన్సిపల్ రత్నకుమారి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సాధారణ విద్యతో పాటు, ఒకేషనల్ విద్య (వృత్తి విద్య) అత్యంత ఆవశ్యకమైనది. ఇది కేవలం పుస్తక జ్ఞానాన్ని కాకుండా, నేరుగా ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తుంది అని ప్రతీ విద్యార్థి దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేశారు,వైస్ ప్రిన్సిపల్ ప్రసాద రావు మాట్లాడుతూ సంప్రదాయ విద్యతో పాటు, వృత్తి విద్యను అభ్యసించడం ద్వారా నేటి పోటీ ప్రపంచంలో విజయవంతమైన కెరీర్ రూపొందించుకోవచ్చు అని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, ఒకేషనల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రీ సర్వే పై ప్రజలకు అవగాహన పెంపొందించేలా గ్రామసభ ,ర్యాలీ




**తాళ్లపూడి, ఏప్రియల్ 23, ప్రజాజ్యోతి న్యూస్** రీ సర్వే పై ప్రజలకు అవగాహన పెంపొందించడం కోసం బుధవారం ప్రక్కిలంక గ్రామపంచాయతీ నందు సర్వేపై ప్రక్కిలంక లంకలభూములపై జరుగు 5వ దశ రీ సర్వేపై మండల తాహసిల్దర్ లక్ష్మీ లావణ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి అవగాహన ర్యాలీని చేపట్టారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రైతులు రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరికరాలతో భూములు సర్వే చేపట్టనున్నట్టు తెలిపారు. సర్వే నందు గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియలో మీ యొక్క భూ సమస్యలు అనగా సర్వే నెంబర్లు తప్పుగా నమోదు అయి ఉండటం, ఒక సర్వే నెంబర్ ఆన్లైన్ అయి ఉండి భూమి మీద వేరే నెంబర్ లో ఉండటం, చనిపోయిన వారి పేరు మీద ఉన్న భూములు వారి కుటుంబ సభ్యులకు మ్యుటేషన్ ద్వారా పేర్లు మార్చుటకు ఇలాంటి మొదలైన సమస్యలు ఈ యొక్క రీ సర్వే నందు పరిష్కారం అవుతాయని, కావున పొలం ఉన్న రైతులు అందరూ ఈ రీ సర్వే కి సహకరించి మీ యొక్క సమస్యలు పరిష్కరించుకోవాలని తెలియజేశారు. సర్వేపై రైతులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ కైగాల రామకృష్ణ ,వీఆర్వో సుజాత, గ్రామ సర్వేయర్లు, రైతులు ,గ్రామస్తులు పాల్గొన్నారు

## అంగన్వాడీలకు వేసవి సెలవులు ఇవ్వాలి



**బాపట్ల ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యలు తక్షణం పరిష్కరించి వేసవి సెలవులు మంజూరు చేయాలని బాపట్ల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శైలజ శ్రీ డిమాండ్ చేశారు. గురువారం బాపట్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ సలీమాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019 నుంచి ఇప్పటివరకు జీతాలు పెంచలేదని, కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని కోరారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. పెరుగుతున్న నిత్యావసర ధరల నేపథ్యంలో ప్రస్తుత వేతనాలతో కుటుంబాల నిర్వహణ కష్టమవుతోందని తెలిపారు. అలాగే తీవ్ర ఎండల మధ్య అంగన్వాడీ కేంద్రాలు నడపాలని ప్రభుత్వం ఆదేశించడం అనుచితమని పేర్కొన్నారు. మే నెల మొత్తం సెలవులు ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, హెల్పర్ల ప్రమోషన్‌కు సంబంధించిన జి.ఓ.5ను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె. శరత్, యూనియన్ నాయకులు హేమమాలిని, సీతామహాలక్ష్మి, పద్మ, అశ్విని, రాహేలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో విషాదం పెట్రోల్ పోసుకున్న డ్రైవర్

**వరంగల్ :** వరంగల్ జిల్లా నర్సంపేటలో విషాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న నర్సంపేట పట్టణానికి చెందిన శంకర్ గౌడ్ అనే డ్రైవర్ ఆత్మహత్య యత్నం చేశాడు. గత రెండు రోజులుగా డ్రైవర్ శంకర్ ఆర్టీసీ సమ్మెలో పాల్గొంటున్నాడు. అయితే, ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి సానుకూల స్పందన లేకపోవడంతో శంకర్ తీవ్ర మనస్థాపం చెందాడు. ఈ క్రమంలో ఆత్మహత్యాయత్నం చేశాడు. బస్టాండ్ ఆవరణలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్నాడు. గమనించిన తోటి సిబ్బంది, పోలీసులు వెంటనే అప్రమత్తం అయ్యారు. మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన శంకర్ ను ఆసుత్రికి తరలించారు.ఆత్మహత్యాయత్నం చేసిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ ను వరంగల్ ఎంజీఎంకు తరలించారు ఆర్టీసీ కార్మికులు. అతడి పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషయం తెలుసుకుని ఆర్టీసీ కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో ఎంజీఎంకు చేరుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎంజీఎంకు వెళ్లి తీవ్రంగా గాయపడ్డ కార్మికుడిని పరామర్శించారు. అటు కలెక్టర్ సత్య శారద, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సైతం వరంగల్ ఎంజీఎంకు చేరుకున్నారు.తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉధృత రూపం దాల్చింది. డిమాండ్ల సాధన కోసం కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరింది.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే ప్రధాన డిమాండ్ తో కార్మికులు ఆందోళన బాట పట్టారు.

## పొందూరు ఏపి మోడల్ స్కూల్ కు ఎంపికైన దల్లవలస విద్యార్థులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఏపీ మోడల్ స్కూల్ పొందూరు పరీక్షలో దల్లవలస విద్యార్థులు కనబరిచారు. మండలం దల్లవలస దల్లవలస మోడల్ ప్రైమరీ కు సంబంధించి వి వినయ్ 72, కిలాన తరుణ్ 63, పెంకి గాయత్రి 50 , కె విఘ్నేష్ 48 మార్కులు సాధించి పొందూరు ఏపి మోడల్ స్కూల్ కు ఎంపికయ్యారని ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పొన్నాడ తేజేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వీరికి ఉపాధ్యాయులు వావిలపల్లి వెంకట సత్యన్నారాయణ గురుగు బెల్లి ప్రసాద రావు , సీపాన ప్రసాద రావు అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో చదువు భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## చిన్నారుల పెద్ద మనసు.. చలివేంద్రం ఏర్పాటు



**ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం దొడియం గ్రామంలో దస్తగిరి స్వామి దర్గా సమీపంలోని పచ్చని వేపచెట్ల నీడలో 3వ తరగతి చదువుతున్న చిన్నారులు పెద్ద మనసుతో చలివేంద్రం ఏర్పాటు చేసి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. మండుతున్న ఎండల్లో దాహంతో వెళ్తున్న ప్రయాణికులు, గ్రామస్తుల కోసం చల్లని తాగునీటిని కుండల్లో ఏర్పాటు చేశారు.చిన్న వయసులోనే సేవాభా వంతో ముందుకొచ్చిన ఈ చిన్నారుల ఆలోచన గ్రామస్థులను ఆకట్టుకుంది. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ సమయంలో వారి చలివేంద్రం ఎంతోమందికి ఉపశమనం కలిగిస్తోంది.సామాజిక బాధ్యతను చాటుతూ చిన్నారులు చేసిన ఈ మంచి పనిని గ్రామ పెద్దలు, స్థానికులు అభినందిస్తూ, వీరు అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

## పొన్నంపల్లెలో 'పల్లె నిద్ర



ప్రజలకు చేరువైన మైలవరం పోలీసులు

ఎస్ ఐ డాక్టర్ సి శ్యామ్ సుందర్ రెడ్డి



**ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్** మైలవరం వైఎస్సార్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు చేపడుతున్న 'పల్లె నిద్ర' కార్యక్రమంలో భాగంగా మైలవరం మండలంలోని పొన్నంపల్లె గ్రామంలో బుధవారం రాత్రి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎస్ఐ డా. శ్యాం సుందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామస్థులతో సమావేశమైన ఎస్ఐ డా. శ్యాం సుందర్ రెడ్డి పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేశారు. వాట్సాప్ కాల్స్ చేసి డిజిటల్ అరెస్ట్, డ్రగ్స్ కేసులు, ఆధార్ దుర్వినియోగం, కోర్టు అధికారులు అంటూ బెదిరించి అమాయకుల నుంచి డబ్బులు దోచుకుంటున్న మోసగాళ్ల మాయలో పడవద్దని సూచించారు. ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే డయల్ 112 లేదా 1930కు సమాచారం అందించాలని తెలిపారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారిని బాగా చదివించి ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని కోరారు. చదువుకునే వయసులో మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంచాలని సూచించారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశపడకుండా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అద్భుత ప్రతిభ - ఎస్ఐ దిలీప్ కుమార్, కానిస్టేబుల్ సుధాకర్‌లకు జిల్లా ఎస్పీ ప్రశంసలు

**హోళగుంద, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి న్యూస్ –** నేర విచారణ మరియు దొంగిలించబడిన సొత్తు రికవరీలో అద్భుతమైన పనితీరు కనబరిచినందుకు గాను ఎస్సై ఎస్ఐ దిలీప్ కుమార్ గురజాల మరియు కానిస్టేబుల్ సుధాకర్‌లకు అరుదైన గౌరవం దక్కింది. తమ విధి నిర్వహణలో విశేష నిబద్ధత చాటిన వీరిద్దరినీ అభినందిస్తూ గురువారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ఎస్ఐ దిలీప్ కుమార్ మరియు కానిస్టేబుల్ సుధాకర్‌లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. నేరస్తులను పట్టుకోవడంలోనూ, దొంగలించబడిన సొత్తును రికవరీ చేయడంలో వీరు చూపిన చొరవను జిల్లా పోలీసు యంత్రాంగం కొనియాడింది.ఈ సందర్భంగా పలువురు పోలీసు ఉన్నతాధికారులు ఎస్ఐ దిలీప్ కుమార్ మరియు కానిస్టేబుల్ సుధాకర్‌లకు అభినందనలు తెలియజేశారు.

## జిగాటపు సూరిబాబు ఆధ్వర్యంలో భద్రవరంలో పలువురు వైసీపీ నుండి టిడిపి పార్టీలో చేరిక..

---పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సత్యప్రభ

--మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు సమక్షంలో చేరిక



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,గ్రామ టీడీపీ నాయకులు జిగటాపు సూరిబాబు ఆధ్వర్యంలో పలువురు వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరారు.వీరికి పెద శంకర్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పార్టీ కడువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.తెలుగుదేశం పార్టీ, స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరామని ఈ సందర్భంగా వారు తెలిపారు.పార్టీలో చేరిన వారిలో చీమల వెంకటేశ్వరరావు,ఉగ్గిరాల రాజు,అకన సూరిబాబు, పులిమంతుల వెంకట సత్యనారాయణ,ఆకన చినబాబు,సబ్బి అప్పారావు,జల్లూరి రాజకుమార్,విప్పర్తి చినబాబు,రాయపురెడ్డి వీరమాణిక్యం తదితర సుమారు 50 మందికి పైగా టీడీపీలో చేరిన వారిలో ఉన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

--ఎస్సై లక్ష్మీకాంతం

--ప్రత్తిపాడు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద హెల్మెట్ వినియోగంపై అవగాహన

-- మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో హెల్మెట్ వినియోగం కీలక పాత్ర పోషిస్తుందని ఎస్సై లక్ష్మీకాంతం పేర్కొన్నారు.ప్రత్తిపాడు ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గురువారం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ పరికరం హెల్మెట్ అని అన్నారు.చాలామంది నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.పోలీసులు వాహనదారులను ఆపి హెల్మెట్ అవసరాన్ని వివరించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే యువత బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, వేగం నియంత్రణలో ఉంచాలని హెచ్చరించారు.హైవే కనెక్టివిటీ ఉన్న గ్రామాల ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్ హెల్మెట్ ధరించాలని సూచించారు.అలాగే మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మికాంతంతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

## పలు విత్తనాల ఎరువుల దుకాణంలో తనిఖీ చేసిన ఏవో సరిత



**నందవరం,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి ):** మండలం కేంద్రంలో ఉన్న విత్తన, దుకాణం నందు సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా విత్తనాలను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి ఎస్.సరిత. సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన దుకాణంలో మొత్తం 590 ప్యాకెట్ లను శ్రీ లక్ష్మీనరసింహస్వామి ట్రేడర్స్ లో 90 ప్యాకెట్లువీటి విలువ రూ 80000 / శ్రీ సప్తగిరి ట్రేడర్స్ నందవరం 500ప్యాకెట్లు వీటి విలువ రూ,3,53,192.తాత్కాలిక నిలుపుదల చేయడమైనది -విత్తనాలను బిజినెస్ చేసుకునే డీలర్లకు ముఖ్యంగా ఫారం - జ సర్టిఫికేట్, రైతులకు విక్రయించే అన్ని రకాల విత్తనాలు లైసెన్సులో ఇంక్లూడ్ అయి ఉండాలి మరియు గోడౌన్ లైసెన్సులో ఇంక్లూడ్ చేసుకొని మాత్రమే విత్తనాలను రైతులకు విక్రయించాలి, రైతులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని విత్తనాల బిల్లులు లేకుండా విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మాజీ సీఎంను కలిసిన. పోలిరెడ్డి బ్రదర్స్



**గోపవరం ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** పులివెందులలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధా ఆధ్వర్యంలో జడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డి మరియు సీనియర్ నాయకులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెద్ద పోలిరెడ్డి. బైసాని శివ శంకర్ రెడ్డి . కలిశారు . మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీరిని చూసి ఆత్మీయంగా పలకరించారు. బద్వేల్ ప్రాంతం రాజకీయ పరిస్థితుల గురించి చర్చించడం జరిగింది.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్



**బాపట్ల ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలోని ఈవీఎం గోదాములు పూర్తిస్థాయిలో భద్రంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ స్పష్టం చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం బాపట్లలోని ఈవీఎం గోదామును ఆకస్మికంగా పరిశీలించిన ఆయన, భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గోదాములకు వేసిన తాళాలు, సీల్స్‌ను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలవుతున్నాయో లేదో సమగ్రంగా తనిఖీ చేశారు. గోదాముల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని పోలీసు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని, ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గోదాముల వద్ద 24 గంటల భద్రత, నిరంతర పర్యవేక్షణ, రికార్డు నిర్వహణ పద్ధతులను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో డీఆర్ఓ జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి. గ్లోరియ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, మండల తహసీల్దార్ షాలీమ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయి...ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు..!!



**జి.కొండూరు :( ఏప్రిల్ 23,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** పల్లెల్లో ఆరోగ్య నిలయాల నిర్మాణంతో వైద్యసేవలు అందుబాటులోకి తేవడంతో పాటు ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.మైలవరం మండలంలోని మర్సుమల్లి గ్రామంలో రూ.36లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం (హెల్త్ సెంటర్) నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం శంకుస్థాపన చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో భవనం పూర్తి చేయాలని ఆదేశించారు. గోకులం షెడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను సాధించడం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ప్రధాన లక్ష్యమన్నారు.మైలవరం నియోజకవర్గంలో రూ.9.35 కోట్లతో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇవన్నీ వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంత ఆదేశాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం..ముప్పిడి నాగేశ్వరరెడ్డి..!!



**జి.కొండూరు :( ఏప్రిల్ 23,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో రబీ సీజన్ 2025-26కు రెడ్డిగూడెం, రంగాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (మీస్రా) ప్రకారం క్వింటాల్‌కు రూ.2369 చొప్పున ధాన్యం కొనుగోలు జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరెడ్డి పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు.రైతులకు మంచి ధర లభించేలా ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉపయోగపడతాయని, నేరుగా చెల్లింపులు జరగడం వల్ల పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు.రైతులు ఈ-కేవైసీ పూర్తి చేసి, నిర్ణయించిన తేమ ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులకు మేలు చేసి వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిర్మానుష్యంగా నాలుగు రోడ్ల కూడలి.క్రిష్టిపాడు



**దొర్నిపాడు ప్రజాజ్యోతి న్యూస్ మార్చి 23 (టి.అఖిల్ రిపోర్టర్)** దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు గ్రామంలో ఒక్క మానవుడు కూడా లేని పరిస్థితి. ఉదయం ఏడు గంటలకే భానుడు భగభగమంటూ పరుగులు తీస్తున్నాడు ప్రతి రోజు 42లీ డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. ఈ సందర్భంగా కర్ఫ్యూ విధించినట్టుగా ఒక్క మానవుడు కూడా రోడ్ల మీద కనపడని పరిస్థితి పేర్కొంది

## సేజ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో నాణ్యమైన విద్య.

స్కూల్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరి.




**ముత్తుకూరు, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** సేజ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు నాణ్యమైన విద్య లభిస్తుందని స్కూలు ప్రిన్సిపల్ ఉమామహేశ్వరి అన్నారు. గురువారం స్కూల్ ఆవరణంలో 16వ వార్షికోత్సవ వేడుకలు తోపాటు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రిన్సిపల్ ప్రారంభించారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. విద్యార్థులు వివిధ వేషధారణతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ పదంగా కార్యక్రమాలు చేశారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడారు. ఇప్పటివరకు తమ స్కూలుకు 11 ప్రతిభ అవార్డు వచ్చినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరి కొన్ని అవార్డులు సాధిస్తాం అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల కృషి స్కూల్ అభివృద్ధికి ఉందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రశంసా పత్రాన్ని పొందిన సీఐ శ్రీనివాసులు మరియు పోలీస్ సిబ్బంది



**ఎమ్మిగనూరు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి ):** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో వివిధ కేసులను చేదించడంలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు,పోలీసు సిబ్బందికి డి ఐ జి విక్రాంత్ పాటిల్ (జిల్లా ఇంచార్జ్ ఎస్పీ) ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు డీఎస్పీ మరివాడ భార్గవి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం పట్టణంలోని ద్విచక్ర వాహనాలు దొంగలిచిన దొంగలను పట్టుకుని అలాగే వారి వద్దనుండి ద్విచక్ర వాహనాల్ని రికవరీగా సుమారు 12 వాహనాలను స్వాధీనం పరుచుకుని బాధితులకు న్యాయం చేయడంతో అలాగే ఎటువంటి కేసుకైనా బాధితులకు త్వరగా న్యాయం చేయడంతో పాటు పట్టణంలో యువత క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న విషయం తెలుసుకుని ఆ వ్యక్తులను పోలీస్ వారు పట్టుకున్నారు. పోలీస్ అంటే జిల్లాల్లో ఎమ్మిగనూరు పోలీస్ శభాష్ అనే విధంగా పట్టణ డీఎస్పీ మరివాడ భార్గవి అలాగే పట్టణ సీఐ శ్రీనివాసులు వారి సిబ్బంది వృత్తిని కొనసాగిస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు మరియు మద్దిలేటి (హెచ్ సి) పోలీసులు రఘు,హుస్సేన్ బాషా, సుధాకర్,గోపాల్ లు వృత్తి పరంగా డ్యూటీలో ప్రతిభ కనబరిచినందుకు గాను డిఐజి విక్రాంత్ పాటిల్ (జిల్లా ఇంచార్జ్ ఎస్పీ) జిల్లా ఎస్పీ ఆఫీస్ లోఅభినందిచారు. ఈ కార్యక్రమంలో అడిష్నల్ ఎస్పీ హుస్సేన్ పిరా, ఎమ్మిగనూరు డీఎస్పీ మరివాడ భార్గవి పాల్గొన్నారు.

## చక్రవర్తి శ్రీ భగీరథ మహర్షి జయంతి లో పాల్గొన్న ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణంలోని ఉప్పర కళ్యాణ మండపంలో నిర్వహించిన చక్రవర్తి శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పర సగర కుల పెద్దలతో కలిసి పాలాభిషేకం, పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. పట్టణ కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పర సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు, స్వర్గీయ శ్రీ బి.వి. మోహన్ రెడ్డి గారి అభివృద్ధి కార్యక్రమాలు---పట్టా స్థలాలు, కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ తదితర సేవలను స్మరించారు.ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, గంగానదిని భూమిపైకి తీసుకువచ్చిన మహానుభావుడు శ్రీ భగీరథ మహర్షి సేవలు సదా స్మరణీయమని తెలిపారు. ఆయన చూపిన త్యాగం, సంకల్పం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని చెప్పారు. అలాగే కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం కట్టుబడి మంచి పాలన అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పర సగర సంఘం పట్టణ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు సమాజ ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్ :**ఏపీ మోడల్ స్కూల్ పొందూరు నిర్వహించిన పరీక్షల్లో పొందూరు మండల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు మండలం వావిలపల్లి ఏపి మోడల్ స్కూల్ కు 100 మార్కులకు గాను వావిలపల్లి మండల ప్రైమరీ స్కూల్ విద్యార్థులు హనుమంతు నందిని 70 , సనపల ఉమాదేవి 59, బరాటం జెస్సిత 46 మార్కులు సాధించి సెలెక్ట్ అయినట్లు ఉపాధ్యాయురాలు గురుగుబెల్లి సన్యాసమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# డ్వాక్రా సంఘాల్లో పటిష్టతకు డిజిటల్ కమ్యూనికేషన్.

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు...!!
- 5జి స్మార్ట్ ఫోన్లతో మరింత వేగంగా వి.ఓ.ఏల సేవలు.
- రాజకీయాలకు తావు లేకుండా డ్వాక్రా సంఘాలు.
- చీటింగ్ చేసిన వారిని ఉపేక్షించేది లేదు.
- 220 మంది బుక్ కీపర్లకు సెల్ ఫోన్లు అందజేత.

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, 23/04/2026.





**జి.కొండూరు :( ఏప్రిల్ 23,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**డ్వాక్రా సంఘాలను మరింత పటిష్టం చేయడానికి డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.మైలవరం నియోజవర్గ పరిధిలోని 220 మంది గ్రామైక్య సంఘాల సహాయకులకు (వి.ఓ.ఏలు) (బుక్ కీపర్లు) 5జి సాంకేతికతతో కూడిన స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం అందజేశారు. మైలవరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ రాజకీయాలకు తావు లేకుండా తన హయాంలో డ్వాక్రా సంఘాల నిర్వహణ ఉందన్నారు. డ్వాక్రా సంఘాలలో నిధుల దుర్వినియోగం, చీటింగ్ వంటి పనులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమన్నారు. ముచ్చినపల్లిలో జరిగిన చీటింగ్ పై తక్షణమే చట్టప్రకారం చర్యలు చేపట్టాలని డిఆర్డీఏ పిడీని కోరారు. కులాలు, మతాలకు అతీతంగా పాలన కొనసాగిస్తున్నట్లుగా పేర్కొన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లు వచ్చే సమావేశాల్లో తప్పకుండా ఆమోదం పొందుతుందన్నారు. మహిళలు కూడా ప్రజాప్రతినిధులుగా సమర్థవంతంగా పురుషులకు ధీటుగా పని చేస్తున్నారని అన్నారు.నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామస్థాయిలో గ్రామైక్య సంఘాల సహాయకుల సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకు చేర్చడంలో పని కీలక పాత్ర పోషిస్తున్న వి.ఓ.ఏలు వారి నివేదికలను వేగంగా పంపే అవకాశం ఉంటుందన్నారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా గ్రామ సంఘాల కార్యకలాపాలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగుతాయన్నారు. మూడు దశాబ్దాల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు డ్వాక్రా సంఘాలను వెలుగు పథకంతో ప్రారంభించి, ఎందరో మహిళలకు స్వయం ఉపాధి కల్పించారన్నారు. మహిళా సాధికారతకు అప్పట్లోనే తొలి అడుగు వేశారన్నారు. వి.ఓ.ఏలు హర్షం వ్యక్తం చేస్తూ, తమ పనితీరును మరింత మెరుగుపర్చేందుకు ఈ స్మార్ట్ ఫోన్లు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు
## కాంగ్రెస్ పార్టీ కుట్రలకు చెంపపెట్టు

**రాజకీయ అవసరాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**హుస్నాబాద్ :** ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన స్టే బీఆర్ఎస్ పార్టీ నిజాయితీకి నిదర్శనం.రాజకీయ కక్షసాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తు రైతులను ఆగం చేసింది ఈ కాంగ్రెస్ పార్టీ.ఇప్పటికైనా రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేస్తు సాగునీటిని విడుదల చేయాలి.రెండున్నరేళ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్అది పీసీ ఘోష్ కమిషన్ కాదని, ముమ్మాటికీ పీసీసీ నివేదికని బీఆర్ఎస్ పార్టీ ముందు నుంచి చెబుతున్న మాట ఇవ్వాళ అక్షరాలా నిజమని తేలిపోయింది.భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దేశంలోని గౌరవ న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైంది.ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలకు బ్రేక్ పడినట్లయింది.ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మేడిగడ్డ బ్యారేజిలో స్వల్పంగా దెబ్బతిన్న రెండు పిల్లర్లను రిపేర్ చేసి, రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలి.గోదావరి జలాలను పక్క రాష్ట్రానికి దోచిపెట్టి, తెలంగాణలో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే కుతంత్రాలను ఇంకా కొనసాగించాలని చూస్తే రేవంత్ సర్కారును రైతులు ఉరికించి కొట్టే రోజులు తప్పవని హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది, రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుంది అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ ఘోర వైఫల్యం

**రోడ్డెక్కిన అన్నదాతలు**

**వారికి సంఘీభావం తెలిపిన భాజాపాకిసాన్ మోర్చా నాయకులు**

ఖమ్మం : తల్లాడ మండలంలో వరి ధాన్యం మొక్కజొన్నలు కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం, జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అన్నదాతలు ఈరోజు రోడ్డుపై బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. "ప్రతి గింజ కొనుగోలు చేస్తాం" అని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు రైతులను నడిరోడ్డుపై పడేసి చేతులు ఎత్తేసిన పరిస్థితి నెలకొంది. గత 20 రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పుకున్న ప్రభుత్వం, ఇంతవరకు ఒక్క గింజ కూడా కొనలేకపోవడం దాని అసమర్థతకు నిదర్శనం. గత 30 రోజులుగా రైతులు వరి కోతలు కోసి, ఎండబెట్టి, కొనుగోలు కేంద్రాల వద్ద రాశులుగా పోసి, ఎండవానల మధ్య రాత్రింబవళ్లు కాపలాగా పడుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు స్థానిక అధికారులకు వినతిపత్రాలు అందించినా, వారి నుంచి స్పందన లేకపోవడం రైతుల్లో ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఈ నేపథ్యంలో రైతులంతా కలిసి తల్లాడ రింగు రోడ్డులో బైఠాయించి తమ గళాన్ని వినిపించారు. ఈ నిరసనకు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా పూర్తిస్థాయి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చల్లా నాగులు, జిల్లా నాయకులు ఆపతి వెంకట రామారావు మాట్లాడుతూ రైతులను మోసం చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని తక్షణమే ధాన్యం మొక్కజొన్నలను కొనుగోలు ప్రారంభించాలని ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు.

## మర్రివీడులో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,జ్యోతుల పెదబాబు

-- సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మజ్జిగ పంపిణీ

**కాకినాడ జిల్లా ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామపంచాయతీలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మండల టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెదబాబు తో కలిసి పర్యటించి పలు కార్యక్రమాలను ప్రారంభించారు. పరిమితడక గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న ఉపాధి కార్మికులకు సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్మికులకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి తెలిపారు. కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మర్రివీడు గ్రామంలో గత ప్రభుత్వ కాలంలో ప్రారంభమై నిలిచిపోయిన సచివాలయం,వెల్నెస్ సెంటర్ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనల మేరకు ఈ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.



ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,జ్యోతుల పెదబాబు కలిసి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమం తమ ప్రధాన లక్ష్యమని,ఆగిపోయిన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామరాజు వర్మ,ఏపీఓ సురేష్ బాబు కూటమి నాయకులు ఊలపల్లి శ్రీకాంత్,బుజ్జిరాజు,నీలి సత్యనా రాయణ,సిరిపురపు శ్రీను, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకపోతే ఫైన్ కాదు.. ఫైన్ అమౌంట్ తో హెల్మెట్లు అందచేసిన సిఐ ఎన్ రమేష్

**-ప్రజల ప్రాణ భద్రతే ముఖ్యమంటూ హెల్మెట్ పై అవగాహన**



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రోడ్డు ప్రమాదాల నివారణకు కాకినాడ ట్రాఫిక్ 1 సిఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు వినూత్నంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానా విధించడం బదులుగా,వారికి కొత్త హెల్మెట్లు కొనిపించి తలపై ధరింపజేస్తూ ప్రాణ భద్రతపై చైతన్యం కల్పించారు.జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు పలు ముఖ్య సూచనలు ఒకేసారి తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.ట్రిపుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్ పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.సెల్ఫోన్లో మాట్లాడుతూనే డ్రైవింగ్ చేయడం,రాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు.అలాగే మాడిఫైడ్ సైలెన్సర్ల వాడకం ఆరోగ్యానికి హానికరమని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్లు మాత్రమే ఉపయోగించాలని సూచించారు.రెడ్ సిగ్నల్ పడినప్పుడు స్టాప్ లైన్ వెనుక వాహనాలను ఆపడం తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.కాకినాడలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నిబంధనలు ఉల్లంఘిస్తే ఆటోమేటిక్ ఈ-చలానా వ్యవస్థ ద్వారా జరిమానాలు విధించబడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 సిఐ ఎన్ రమేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**: డివైఎఫ్ఐ**

**గోపవరం ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చినాక వారి భవిష్యత్తును తుంగలో తొక్కేసి నిరుద్యోగ యువత గురించి పట్టించుకోవడమే మానేసింది. ఈరోజు నిరుద్యోగుల భవిష్యత్తు అంధకారంగా తయారయింది నిరుద్యోగుల భవిష్యత్తుపై ఈ ప్రభుత్వం సీత కన్నె సింది నిరుద్యోగులు అంటే ఈ ప్రభుత్వానికి పట్టరాని కొయ్యగా కనిపిస్తున్నారు. నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ ఆదిల్,డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నారా లోకేష్ గారు పాదయాత్ర సందర్భంగా ఊరు ఊరు తిరుగుతూ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చి ఎన్నికలు అయిపోయిన తర్వాత ఇచ్చినటువంటి హామీలను మరిచారని గుర్తు చేశారు అధికారంలోకొస్తే ప్రతి ఏటా ఖాళీ ఉన్నా వివిధ శాఖలలో ఖాళీలను భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం అని




నిరుద్యోగుల ఉద్యోగులు వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని అలా అనేక హామీ ఇవ్వడం జరిగింది అన్నారు, రాష్ట్రంలో అన్ని శాఖల వివిధ పోస్టు ఖాళీగా ఉన్నాయని వాటిని ఎప్పుడు భర్తీ చేస్తారని వారు రాష్ట్ర ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని లేకపోతే డివైఎఫ్ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు మడమాల ఓబుల్ రెడ్డి పట్టణ సహాయ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## పోషణ పక్వడ కార్యక్రమం లో పాల్గొన్న లోతుగెడ్డ తులసీ వరప్రసాద్ రావు.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు "పోషణ పక్వడ కార్యక్రమం" సందర్భంగా మాట్లాడుతూ, పోషణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆయన తెలిపారు పిల్లల ఆరోగ్యం దేశ భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని, పోషకాహార లోపం వల్ల పిల్లలు బలహీనంగా మారుతున్నారని అన్నారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవాలని, తల్లి పాల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. పోషకాహారం ఖరీదైనదిగా భావించాల్సిన అవసరం లేదని, మన ఇళ్లలో లభించే పప్పులు, పాలు, గుడ్లు, ఆకుకూరలతోనే మంచి ఆరోగ్యం సాధ్యమని ఆయన తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. చివరగా, పోషణపై అవగాహన పెంచుకుని "పోషణ పక్వడ కార్యక్రమం"ను విజయవంతం చేయాలని తులసీ వర ప్రసాద్ రావు పిలుపునిచ్చారు.

## కూలీలకు గుదిబండగా మారిన కూటమి ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యేరెడ్డిశాంతి.**




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.** పాతపట్నం కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం – ఉపాధి కూలీల బతుకులు బుగ్గిపాలు ఉపాధి హామీ పథకం అమలులో టీడీపీ కూటమి ప్రభుత్వ జాప్యం కూలీలకు గుదిబండగా మారిన వేతనాల పెండింగ్ ?పనులు లేక గ్రామీణ ప్రజల వలసల బాట ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు అత్యంత దారుణంగా ఉందని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామీణ పేదలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఉపాధి హామీ పథకం అత్యుత్తమంగా అమలు జరిగిందని గుర్తు చేశారు. కేంద్ర నిధులను ఎప్పటికప్పుడు సమీక్షించి, కూలీల ఖాతాల్లోకి నేరుగా వేతనాలు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నాం. సాంకేతికతను జోడించి అవినీతికి తావు లేకుండా పనులు నిర్వహించాం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ పేదల జీవన ప్రమాణాలు పెంచాం. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పథకం లక్ష్యానికే ఈ ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది. పనుల కేటాయింపులో జాప్యం, వేతనాల చెల్లింపులో నిర్లక్ష్యం వల్ల పేదల కడుపు కొడుతున్నారు. పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించకపోవడంతో కూలీలకు ఉపాధి హామీ పథకం ఒక గుదిబండలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు దొరక్క, చేసిన పనులకు డబ్బులు రాక నిరుపేదలు పొట్ట చేతపట్టుకుని ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. సకాలంలో వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ కోసం కూలీలు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారు.పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ వేతనాలన్నింటినీ వెంటనే విడుదల చేయాలి. ?పథకం అమలులో జాప్యం లేకుండా పారదర్శకమైన విధానాన్ని పునరుద్ధరించాలి. ?గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి. ?పేదల శ్రమను దోచుకోవడం మానుకోవాలని, లేనిపక్షంలో వైఎస్సార్సీపీ తరపున పేదల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ఎస్పీ వకుల్ జిందాల్ నేతృత్వంలో క్రికెట్ బెట్టింగ్ ముఠాలపై దాడులు



**గుంటూరు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**గుంటూరు నగర పరిధిలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాలపై లాలాపేట, పాత గుంటూరు పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించి 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి నగదు, సెల్ఫోన్లు స్వాధీనం చేసుకుని రెండు కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు.లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటుకూరు రోడ్డులోని చాకలిగుంట ప్రాంతంలో ఒక గృహంలో గుంపుగా చేరి సెల్ఫోన్ల ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో సీఐ ఎ .వి . శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎస్.కె. హసీం మరియు సిబ్బంది దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా 11 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 10 సెల్ఫోన్లు, రూ.1,25,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు ఇస్లావత్ జయరామ్ నాయక్ ఆన్లైన్ వెబ్సైట్ల ద్వారా ఐడీలు సృష్టించి బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.ఈ కేసులో పట్టుబడినవారు: ఇస్లావత్ జయరామ్ నాయక్, గుమనంపాటి రామారావు, తోట గీత వెంకట గోపీనాథ్, షేక్ చిన్న జిన్నా సాహెబ్, పాలపర్తి గోపికృష్ణ, నేలకుర్తి నాగయ్య, భోగ్యం హనుమంతరావు, షేక్ షకుర్, షేక్ నాగుల్ మీరా, కుటాల వెంకట్, దార్ల కోటేశ్వరరావు.అలాగే పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నందివెలుగు రోడ్డులోని చిన్నారి కిల్లి కొట్టులో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో గుంటూరు ఈస్ట్ డీఎస్పీ ఎస్.కె . అబ్దుల్ అజీజ్ పర్యవేక్షణలో సీఐ కే. వెంకట ప్రసాద్, ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ సిబ్బందితో కలిసి దాడులు జరిపి 4 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.75,000 నగదు, 3 స్మార్ట్ఫోన్లు, ఒక రికార్డు బుక్ స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో పట్టుబడినవారు: షేక్ రియాజ్, సుర చిన్న కేశవులు? చిన్నారి, తుమ్మూరు రవీంద్రనాథ్ కుమార్ రెడ్డి? రవి, బల్ల వెంకటేశ్వర రెడ్డి.విచారణలో ఐపీఎల్ మ్యాచ్లపై ఫేవరెట్, హిట్టింగ్, ఫ్యాన్సీ బెట్టింగ్లు వాట్సాప్ ద్వారా సమాచారం పంపిస్తూ, ఫోన్ కాల్స్ ద్వారా నమోదు చేసుకునే విధంగా నిర్వహిస్తున్నట్లు తెలిసింది.ఐపీఎల్ సీజన్లో క్రికెట్ను ఆస్వాదించాలి గానీ బెట్టింగ్లకు పాల్పడకూడదని, ఇలాంటి చట్టవ్యతిరేక చర్యలు ఆర్థిక నష్టాలకు దారితీసే ప్రమాదం ఉందని ఎస్పీ హెచ్చరించారు.ఈ కేసులను ఛేదించడంలో కృషి చేసిన గుంటూరు ఈస్ట్ డీఎస్పీ ఎస్.కె. అబ్దుల్ అజీజ్, సీఐలు ఎ .వి . శివప్రసాద్, కే. వెంకట ప్రసాద్, ఎస్ఐలు ఎస్.కె. హసీం, అబ్దుల్ రెహమాన్, కానిస్టేబుళ్లు పి . కిరణ్ కుమార్, పి . శంకర్, ఎస్.కె. మీరేవాలి, కే . బాబురావు తదితర సిబ్బందిని ఎస్పీ అభినందించారు



# డెకాయిట్ టీమ్ గుడ్ న్యూస్.. భారీగా టికెట్ ధరల తగ్గింపు

టాలీవుడ్ హీరో అడివి శేష్ హీరోగా వచ్చిన లేటేస్ట్ మూవీ డెకాయిట్. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ఏప్రిల్ 10న రిలీజైన ఈ మూవీ ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తోంది. మొదటిరోజు అడివి శేష్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ రూ. 15 కోట్లతో రికార్డ్ క్రియేట్ చేసిన ఈ మూవీ.. ఇప్పటికీ వసూళ్ల పరంగా ఫర్వాలేదనిపిస్తోంది. ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహించారు. తాజాగా డెకాయిట్ మూవీ టీమ్ గుడ్ న్యూస్ చెప్పింది. సినీ ప్రియులకు ఊరట కల్పించేలా టికెట్ ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని అడివి శేష్ ట్విటర్‌లో షేర్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టికెట్ ధరలు తగ్గించారు. ఏపీలోని సింగిల్ స్క్రీన్స్‌లో రూ.105, రూ.70గా ధరలు నిర్ణయించారు. తెలంగాణలోని సింగిల్ స్క్రీన్స్‌లో రూ.105, రూ.80, రూ.50గా ఖరారు చేశారు. టీజీలోని అన్ని మల్టీప్లెక్స్‌ల్లో మాత్రం రూ.150గా ఫిక్స్ చేశారు. తగ్గించిన ధరలు ఈనెల 24వ తేదీ నుంచి అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. కాగా.. గతంలో మేజర్ సినిమాకు కూడా ఇదే తరహాలో టికెట్ ధరలు తగ్గించారని ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో డెకాయిట్ మూవీని థియేటర్లలో చూడాలనుకున్నావారికి అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పారు. ఈ మూవీని సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ నిర్మించారు. ఈ చిత్రంలో ఠాకూర్, అనురాగ్ కశ్యప్, ప్రకాశ్ రాజ్, కామాక్షి భాస్కర్ల కీలక పాత్రల్లో నటించారు.





# నా వయస్సు మగాళ్లకే నా ప్రాధాన్యం.. ప్రియాంకా చోప్రాలా కుర్రాళ్లను ఇష్టపడను

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్‌గా పేరున్న రాఖీ సావంత్ ఓ ఇంటర్వ్యూలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే రెండు పెళ్లిళ్లు చేసుకుని, విడాకులు తీసుకున్న ఆమె.. మూడో పెళ్లి గురించి మాట్లాడుతూ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంకా చోప్రాపై సెటైర్లు వేసింది. ప్రియాంకా చోప్రా తనకంటే వయసులో చాలా చిన్నవాడైన నిక్ జోనాస్‌ను పెళ్లి చేసుకోవడాన్ని ఉద్దేశించి రాఖీ వ్యంగ్య వ్యాఖ్యలు చేసింది. నా వయస్సులో సగం వయస్సున్న కుర్రాళ్లను ఇష్టపడేందుకు తానేమీ ప్రియాంకా చోప్రాను కాదని రాఖీ సావత్ ఆమె వ్యక్తిగత జీవితం గురించి కామెంట్ చేసింది. ఆ వెంటనే ప్రియాంకా చోప్రా అందాన్ని పొగిడింది. ప్రియాంకా చోప్రా వయస్సు పెద్దగా కనిపించదని, ఆమె యువతిలా ఉంటుందని వ్యాఖ్యానించింది. చూడటానికి నిక్ జొనాస్ కంటే ప్రియాంకా చోప్రానే చిన్నదానిలా కనిపిస్తుందని పేర్కొన్నది. తన వెంట 16, 17, 18 ఏళ్ల వయస్సున్న కుర్రాళ్లు పడుతుంటారని, కానీ ఆ వయస్సు కుర్రాళ్లు తనకు నచ్చరని రాఖీ సావంత్ చెప్పింది. కుర్రాడిని బుట్టలో వేసుకొని పెళ్లి చేసుకోవడానికి నేనేమీ ప్రియాంకా చోప్రాని కాదని వ్యాఖ్యానించింది. తాను తన వయస్సు మగవాళ్లనే ఇష్టపడతానని చెప్పింది. కాగా రాఖీ సావంత్ కామెంట్స్ ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ప్రియాంక చోప్రా తన వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉన్నప్పటికీ.. ఆమెను రాఖీ వివాదంలోకి లాగడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు.


'ది రాజాసాబ్' షాక్ తర్వాత మారుతి స్పందన...

# నెగిటివిటీపై ఆసక్తికర వ్యాఖ్యలు, కొత్త సినిమాతో కంబ్యాక్‌కు రెడీ!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ది రాజా సాబ్ చిత్రం సంక్రాంతి కానుకగా విడుదలైంది. ఫాంటసీ హారర్ కామెడీ జానర్‌లో రూపొందిన ఈ సినిమా రిలీజ్‌కు ముందు మంచి హైప్ తెచ్చుకున్నప్పటికీ, విడుదల తర్వాత నెగిటివ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. ప్రారంభంలో మంచి ఓపెనింగ్స్ వచ్చినా, తర్వాత కలెక్షన్లు మరింత తగ్గి చివరికి డిజాస్టర్‌గా మారింది. ఈ నేపథ్యంలో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో మారుతిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పెద్ద స్టార్ ఇచ్చిన అవకాశాన్ని సరిగ్గా వినియోగించలేదంటూ ట్రోలింగ్ చేశారు. ఈ విమర్శలతో కొంతకాలం పాటు మారుతి సోషల్ మీడియాకు దూరంగా ఉండటమే కాకుండా, బయట కూడా పెద్దగా కనిపించలేదు. అయితే తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న మారుతి ఈ నెగిటివిటీపై స్పందించారు. "మన చుట్టూ ప్రతిరోజూ నెగిటివ్ కంటెంట్, నెగిటివ్ వ్యక్తులు ఉంటారు. అలాంటి పరిస్థితుల్లో పాజిటివ్‌గా ఆలోచించడం, సమాజాన్ని మంచి దిశగా చూడటం చాలా కష్టం" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక 'ది రాజాసాబ్'తో టాప్ డైరెక్టర్ల జాబితాలోకి చేరుతారని భావించిన మారుతికి ఈ సినిమా ఫలితం పెద్ద దెబ్బే కొట్టింది. చిన్న, మధ్యస్థాయి హీరోలతో విజయాలు సాధించిన ఆయనకు ప్రభాస్‌తో పని చేసే అవకాశం ఒక పెద్ద బ్రేక్‌గా భావించారు. కానీ సినిమా ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో విమర్శలు పెరిగాయి. ఇదిలా ఉండగా, ఇటీవల శ్రీరామ నవమి సందర్భంగా మారుతి ఒక ప్రత్యేక పోస్ట్‌ను షేర్ చేశారు. "ప్రతి ప్రయాణం ఒక పాఠం" అంటూ ప్రారంభించిన ఆయన, తన తదుపరి సినిమా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు వెల్లడించారు. దేవుడి ఆశీస్సులతో స్క్రిప్ట్‌కు తుది మెరుగులు దిద్దుతున్నానని చెప్పారు. అలాగే తనకు ఎప్పటికప్పుడు మద్దతు ఇస్తున్న ప్రేక్షకులు, శ్రేయోభిలాషులు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. మారుతి షేర్ చేసిన ఫోటోలో కొత్త సినిమా స్క్రిప్ట్‌ను దేవుడి ముందు ఉంచి పూజ చేసినట్టు కనిపించడం విశేషం. దీంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి పెరిగింది. త్వరలోనే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# కుబేరుడితో రావణుడి యుద్ధం.. 'రామాయణం'లో నితీష్ తివారీ మాస్టర్ ప్లాన్!



బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బడ్జెట్ చిత్రం 'రామాయణం' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ-కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఎఫెక్ట్‌లు హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ స్పెక్టాకిల్ మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

# హిట్స్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల... వరుస ఫ్లాప్స్‌తో కెరీర్‌పై సందిగ్ధం..!



కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె... ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా... ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం. రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా... సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,